SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర పత్రిక
చందా రేట్లు
దినపత్రికవిడిప్రతి—15పై. ఆదివారపుపత్రిక—18పై
(ఆదివారం సంచికతోసహా) పోస్టుద్వారా
రూ.పై. రూ.పై.
సంవత్సరం — 63—00 | 3 నెలలు — 15—75
6 నెలలు — 31—50 | నెలకు — 5—25
సువేజు, ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదువుచున్నారా?

ఉదయం * విజయవాడ మంగళవారం 20-4-1971 Regd. U. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 20 6 పుటలు 15 పైసలు

ఉద్యోగులసమ్మెలో కొత్తమలుపు:

ఉధృతంగా ప్రదర్శనలకు నిర్ణయం

మంత్రుల భవనాలముందు ధారణ : తమ తమ ఆఫీసుల వద్ద పికెటింగ్

ప్రభుత్వం తమతో సంప్రతింపులకు వచ్చేట్టు చేయడానికి తుది కార్యక్రమం

విజయవాడ, ఏప్రిల్ 19 :

రాష్ట్ర ప్రభుత్వం తమతో సంప్రతింపులకు వచ్చేటట్టు గట్టి వత్తిడి చేయడానికిగాను ఈ నెల 21 నుంచి తమ ఆందోళనను ఉధృతం చేయాలని వారంరోజులుగా సమ్మెచేస్తున్న రాష్ట్ర ఎన్.జి.వోలు నిర్ణయించుకున్నారు.

ఈ నెల 21 నుంచి ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికిటింగ్ జరపాలని, 23వ తేదీనుంచి మంత్రుల భవనాలముందు 'ధారణ'లు జరపాలనికూడా వారు తీర్మానించుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సంఘాల సమాఖ్య కన్వీనర్ శ్రీ ఇ. బి. రావు కృష్ణారావు నేడిక్కడ విలేకరులకు ప్రకటించారు.

21 నుండి ప్రతిరోజు ప్రదర్శనలు పికెటింగు నిర్వహింపబడుతుందని జె. పి. ఇ. మరల వివరిస్తూ పిలుపు యిచ్చేదాకా యీ కార్యక్రమం సాగుతుందన్నారు. ప్రజాభిప్రాయాన్ని మలచుకోటానికి 4వ్వర కోట్ల ఆంధ్ర ప్రజానీకం సహకారం సేకరించటానికి చైతన్యవంతమైన కార్యక్రమం రూపొందించబడుతోందని శ్రీ రామకృష్ణారావు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

23 న ఉద్యోగులందరు ఈరోజేంపులు, రాలీలు జరిపి తమ సమైక్యతను, కృతనిశ్చయాన్ని ప్రకటించవలసిందిగా ఉద్యోగులందరిని ఆయన ఉద్బోధించారు ఈ కార్యక్రమం నిర్వహింపబడుతుందని ప్రభుత్వం కనుక యీ హక్కును పరిమితం చేసి నియమబద్ధం చేయటానికి పూనుకుంటే పర్యవసానమేమైనప్పటికీ ఉద్యోగులు ఆ ప్రయత్నాన్ని ఎదుర్కొంటారని శ్రీ రామకృష్ణారావు స్పష్టం చేశారు.

ఈ పోరాటంవల్ల అన్ని శాఖల ఉద్యోగులు ప్రయోజనం పొందుతారని సర్పులు, జూనియర్ ఇంజనీర్లు మొదలైన వారంతా కూడా ఈ పోరాటం కోసం తమ ప్రయోజనాలు తెరువు కోసం తమ ఉనికిని నిలుపుకోటమేనని గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.

సమ్మె ప్రారంభమయిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి అయిదారువందలమంది ఉద్యోగులకు స్వస్తి చెప్పటమే కాకుండా నోటీసులు పంపబడ్డాయని, క్రొత్త వారిని రెండు మూడు వందల మందిని నియమించారని శ్రీ రామకృష్ణారావు తెలియచేశారు.

ముఖ్యమంత్రితో సమ్మె ప్రారంభం కాకముందు యీ నెల 6వ తారీఖున జె. పి. ఇ. సభ్యులు చర్చలు జరిపినప్పుడు తమ తరపున కొన్ని ప్రతిపాదనలు చేయబడ్డాయని వాటికి సత్యవ్రాయాయ ప్రతిపాదనలు సమ్మె ప్రారంభించి వారం రోజులు అయినా యింతవరకు ప్రభుత్వం తరపున రాలేదన్నారు. షరతులు ఏవీ లేకుండా అన్నిసమస్యలను కూలంకషంగా ముఖ్యమంత్రితో చర్చించటానికి తాము ఎప్పుడూ సిద్ధమేనని ముఖ్యమంత్రి తమను నిర్లక్ష్యం చేసి తాము ప్రజలను కలుసుకొని తమ వాదనను తెలుపుకోటానికి అవకాశం లేకుండా ఆర్డినెన్సు జారీ చేసి ఉద్యోగులను కవ్వించారని అందువల్ల యీ ఉధృత కార్యక్రమం నిర్వహించకతప్ప దనిఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర రెవిన్యూ బడ్జెటులో 9 కోట్ల రూపాయలు మిగులు వుందని అది కాక కేంద్రప్రభుత్వం యీ సంవత్సరం ఆంధ్రకు ఎక్స్‌గ్రేషియా గ్రాంటుగా మరో 13 కోట్లరూపాయలు యిచ్చిందని, దీనితోరాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకోర్కెలను ఉదారంగా పరిష్కరించవచ్చునన్నారు.

అటువంటివి ప్రభుత్వం చేయవలసిన ఉద్యోగులు బ్రతుకో—చావో అని పోరాడవలసి తప్పదని, అందుకు ఒక రోజు పూర్తిగా బంద్ నిర్వహింపబడుతుందని కూడా శ్రీ రామకృష్ణారావు హెచ్చరించారు. ఆ రోజు పాలు, మంచినీటి సరఫరా కూడా బంద్ అవుతుందని ఆ బంద్ నిర్వహింపబడే రోజు నాలుగైదు రోజులు ముందుగానే ప్రజలకు తెలియచేస్తామని ఆయన హామీయిచ్చారు. ప్రజలు తగు జాగ్రత్త చర్యలు తీసుకోగలరన్నారు.

—o:o—

పరీక్షల నిర్వహణ టీచర్ల బహిష్కరణ

ఆంధ్రప్రదేశ్ యూనియన్ కార్యవర్గం విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 19 : ఉద్యోగుల సమ్మె విరమింపబడేంతవరకు వార్షిక, లాస్ట్, పబ్లిక్ పరీక్షలను బహిష్కరించాలని ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

విద్యాశాఖ డైరెక్టరు తాను పరీక్షల కమిషనరుగా నిర్వహించవలసిన ఎస్.ఎస్.సి., ఎస్.ఎస్.ఎల్.పి. మొదలైన పబ్లిక్ పరీక్షలను సమ్మె దృష్ట్యా వాయిదావేసి, తన క్రింది అధికారులకు క్లర్కులకు పరీక్షలను నడపవలసిన ఆదేశించుటంపట్ల కార్యవర్గం తీవ్ర అభ్యంతరాన్ని ప్రకటించింది. అర్డినెన్సును భారతు చేయకుండా సమ్మెలో పాల్గొన్నట్లుగానే, డైరెక్టరుగారిఉత్తర్వులపట్ల విద్యాశాఖాధికారి ఆదేశాలను, పాటించకుండా అన్నిరకాల పరీక్షలను ఎగవటం, పేపర్లను దిద్దటం మొదలైన కార్యక్రమాన్ని బహిష్కరించాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ కార్యవర్గం శ్రీ కె. ఎ. పఠాన్ అధ్యక్షతన యిక్కడ సమావేశమయింది.

ప్రభావ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి నివేదిక సమర్పించారు. తాత్కాలికసహకారంతో పట్ట 6 కోర్కెలపై జె. పి. ఇ. లో ప్రభుత్వం సంప్రతింపులు పూనుకొనక పోవటం వల్ల ఆగ్రహాన్ని, ఆవేశాన్ని 15 మంది సభ్యులు ప్రసంగించారు.

సమ్మె పరిస్థితి సమీక్షకు నేడే రాష్ట్ర మంత్రివర్గ అత్యవసర సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం రేపు ఉదయం రెండ్రోజుల గంటలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన సమావేశమై రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెపై చేస్తున్న సమీక్షను గూర్చి చర్చించనున్నది. ఇందువలన ప్రభుత్వ వైఖరిలోగాని సిబ్బంది స్థితిలోగాని మార్పు కనిపించడం లేదు. సచివాలయం ముందు సమ్మెచేస్తున్న సిబ్బంది తమ కోర్కెలు స్వీకరించే నిదానాలు చేశారు. రాజధానిలోగల రాష్ట్రంలోను కూడా ప్రధానమైన సచివాలయ ప్రదేశంలోనే ఉద్యోగుల సమ్మె నేపథ్యంలో ఎలాంటిదుర్జయ ప్రదేశమైంది. సచివాలయంలో నేడు ఉద్యోగుల హాజరు పట్టి సూటికి పన్నెండు శాతం ఉన్నదని శాఖాధికారులు లెక్కలు యిచ్చారు. అయితే ఆ లెక్కలలో పూర్తిస్థాయి సూర్యులేదని ప్రభుత్వ ప్రకటన చెబుతున్నది.

నేటి సాయంత్రం సచివాలయం లోపలిదేవి హాలులో కార్మిక సంఘాలవారు ఉద్యోగుల సమ్మెపట్ల సానుభూతిని స్థైర్యాన్ని సభ చేస్తున్నారు.

రాజధానిలో ప్రభుత్వ అధికారులలో తోడు చిన్న ఉద్యోగుల్లో మాదిరిగానే పట్టుదల సిబ్బంది సమ్మెలో పట్టుగోల్పోకుండా నిలబడి ఉన్నారు. సమ్మె మంత్రి నివాసం ముందు సిబ్బంది కోర్కెలకు సానుభూతి సూచకంగా నిరసనప్రదర్శన చేస్తున్న ఉద్యోగులు ప్రధాన ఉద్యోగులు సమావేశాలు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. షేషయ్య తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు.

ప్రభుత్వ ఉద్యోగుల కోరిక తాత్కాలిక పరిష్కారపు ఆలోచనలు ఇప్పటికే ఉద్యోగుల స్థితితో లేవని రాష్ట్ర ప్రభుత్వోద్యోగి ఒకరు తెలియచేశారు. ఆయన జీతం వివరాలు : 1969—70లో రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ ఆదాయం రు. 230 కోట్లు తలుగుతే, అందులో 99 కోట్ల రూపాయలు సిబ్బంది భరుకింద అయింది. ఇది అభివృద్ధికి సంబంధించని ప్రణాళికేతర వ్యయంలోకి సంబంధించి భర్తులు నిర్వహించటంలో వస్తాయి. ఇందులో ఉపాధ్యాయుల జీతాలు రాష్ట్ర అనగా సూటికి 80 వంతులు రాష్ట్రం ఆదాయం సిబ్బంది జీతాల కింద అంటే సరుస్తున్నది. అదిగాక 1965 నుండి సిబ్బంది జీతభత్యాల కింద రు. 43 కోట్లు ఏటా ఒదరంగా భర్తు పెరిగింది.

ఇప్పుడు ఉద్యోగుల కోర్కెలు ఒప్పుకుంటే ఏటా రు. 12 కోట్లు భర్తు అవుతుంది. అప్పుడు రు. 65కోట్లు దాకా ఏటా అదనపుభర్తవుతుంది. రు. 65వ్వర కోట్ల వరకు ప్రభుత్వానికి వోవర్ డ్రాఫ్టు ఉన్నది. కేంద్రప్రభుత్వం విధించిన విధానాల సంఘం వారి నివేదిక ఇంకా రాలేదు. అది వచ్చాక కొత్త కోర్కెలలో ఉద్యోగులు అంగీకరిస్తారు. ప్రస్తుత ఆర్థిక స్థితిలో తాత్కాలిక పరిహారం ఇవ్వడం అనేది సాధ్యంకాదు. ఏవో చిన్న చిన్న సర్దుబాట్లు తప్ప.

విజయవాడ, ఏప్రిల్ 19 : ప్రభుత్వోద్యోగుల కొనసాగుతున్న సమ్మె సమ్మె రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సి. ఇ. టి. యు. రాష్ట్ర శాఖవారు వివరం స్పష్టపరిచారు. ప్రభుత్వోద్యోగుల పోరాటానికి సి. ఇ. టి. యు. తమ పూర్తిమద్దతు ఇస్తుందని రాష్ట్ర కార్యదర్శి శ్రీ సందారి ప్రసాదరావు తెలియచేస్తున్నారు.

హాజరు

బందరులోనూ ప్రభుత్వ కార్యాలయాలు హాజరయిన సిబ్బంది శాతం సగటు 28.4. ఏప్రిల్ 17 వ తేదీ పోలు శాతం అన్నా మూడు శాతం పెరుగుదల అని ప్రభుత్వ

మిగతా 5 వ పేజీలో

జాంబియా రక్షణమంత్రి శ్రీ ఎ. జి. జులు ఆయన సతీమణి 10 రోజులపాటు ఈ దేశంలో పర్యటనకు వచ్చి 15 వ తేదీన ప్రధానమంత్రి శ్రీమతి గాంధిని కలుసుకున్నారు.

సిల్హెట్ జిల్లా యావత్తూ బంగ్లాదేశ్ విమోచన సైనిక దళాల కైవసం

భీకరపోరాటం అనంతరం షాలూతికోర్ విమానాశ్రయం పట్టివేత: పశ్చిమ పాకిస్తాన్ సైన్యానికి అపారమైన జన నష్టం

షిల్లాంగ్, ఏప్రిల్ 19 :

బంగ్లాదేశ్ విమోచనసైన్యం నేటి మధ్యాహ్నం సిల్హెట్ పట్టణానికి సుమారు కిలోమీటర్ల దూరంలో వున్న అతి కీలకమయిన షాలూతికోర్ విమానాశ్రయాన్ని కైవసం చేసుకొన్నది.

సిల్హెట్ పట్టణం తప్పటికే విమోచన దళం ఆధీనంలో ఉన్నది.

నేడు షాలూతికోర్ విమానాశ్రయం కూడా పట్టుబడడంతో మొత్తం సిల్హెట్ జిల్లా అంతటిని కూడా పాకిస్తానీ సైనికుల బారి నుంచి దాదాపు విముక్తం కానించినట్లయింది.

బంగ్లాదేశ్‌లోని ఈశాన్యరంగంలో పాకిస్తాని సైనికుల ఆఖరి స్థావరకేంద్రం షాలూతికోర్. ఇక్కడ గత వారం రోజులుగా భారీపోరాటం సాగుతోంది.

నేటి మధ్యాహ్నంతో ముగిసిన ఈ పోరాటంలో విమోచన సైన్యం పాకిస్తానీల వద్దనున్న విశేష ఆయుధసంపత్తిని కాదనిలిచినదని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. నేటి పోరాటంలో కనీసం 170 మంది పశ్చిమ పాక్ సైనికులు మరణించారని వీరు అన్నారు.

తూర్పు రంగంలో...

గౌహతి, ఏప్రిల్ 19 : తూర్పు రంగంలోని తాంగయిల్, కాళీగాంజాలో కలుదినం పోరాటం పంపించడానికి పశ్చిమ పాకిస్తానీయులు చేసిన ప్రయత్నాలను విమోచన దళం నేడు తీవ్ర పోరాటం అనంతరం త్రిప్పికొట్టాయని పరిశీలకుల అనుసరించి అత్యంత విశ్వసనీయమయిన వార్తలు అందాయి.

పశ్చిమ పాకిస్తాన్ సైన్యానికి విమోచన దళం తీవ్ర జననష్టం కానించింది.

ఫెనీవద్ద 150 మంది పాక్ సైనికుల వధ

గౌహతి, ఏప్రిల్ 19: బంగ్లాదేశ్ విముక్తి దళం నేడు ఫెనీ వద్ద పాకిస్తాన్ సైన్యాన్ని చుట్టుముట్టి అక్కడవున్న 150 మంది పాక్ సైనికులను వధించినట్లు వార్త అందింది.

పాక్ సేనకు విమాన దళం మద్దతు యిస్తున్నప్పటికీ సాయుధపోరాటంగా విముక్తి దళం యీ దాడి జరిపింది.

—o:o—

నాగపూర్ లోక్‌సభ స్థానం

కొత్తకాంగ్రెస్ అభ్యర్థిపై ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి అధిక్యత

నాగపూర్, ఏప్రిల్ 19 : నాగపూర్ ఉప్రేల్ లోక్‌సభ నియోజక వర్గంలో పోలయిన వోట్ల లెక్కింపు నేడు పూర్తి అయింది ఫార్వర్డ్ బ్లాకు నాయకుడు, ప్రత్యేకనివర్తనవాది శ్రీ జె. బి. దోతే సమీప ప్రత్యర్థి అయినకొత్త కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అర్. సి. శర్మపై 2050 వోట్ల అధిక్యతతో ఉన్నారు. పోస్టల్ బ్యాలట్లను మాత్రం లెక్కించవలసి ఉన్నది. పరిణామాన్ని రేపు అధికార పూర్వకంగా ప్రకటిస్తారు.

శ్రీ దోతేకు 125665 వోట్లు శ్రీ శర్మకు 123615 వోట్లు వచ్చాయి.

ఖ్వాస్పా నుంచి పాక్ సైనికుల గెంటివేత

బంగ్లాదేశ్ సేనల దాడిలో కనీసం 150 మంది పాకిస్తానీయుల మృతి

ఆగర్తలా, మార్చి 19 : అగర్తలాకు 20 మైళ్ళ దూరంలో ఉన్న భారతీయ సరిహద్దు గ్రామం కుమారఘాట్‌ను సమీపిస్తున్న ఖ్వాస్పాను బంగ్లాదేశ్ విమోచన దళాలు నేటి ఉదయం స్వాధీనం చేసుకున్నాయి.

కెప్టెన్ గఫార్ నాయకత్వాన గల ముక్తి ఫౌజ్ సైనికులు నేటి తెల్లవారుజామున 5 గంటలకు పాకిస్తాన్ సైన్యం పై దాడి జరిపారని, కనీసం 150 మంది పాక్ సైనికులను హతమార్చారని తెలిపింది.

పశ్చిమ పాకిస్తాన్ సైన్యానికి ఏప్రిల్ 15 నుంచి శిబిరంగా వుంటున్న తూర్పు పాకిస్తాన్ మాజీ మున్సిఫ్‌గా మంత్రి శ్రీ తాజుద్దీన్‌లతో రెండంబర్లల తమవాన్ని కూడా బంగ్లా సైనికులు స్వాధీనపరిచారు.

పశ్చిమ పాకిస్తాన్ సైన్యం లుబాలుచ్యాల నుంచి ఇంకా కొనసాగుతూ దక్షిణాన వున్న ఖ్వాస్పాలో తిరిగి సురక్షితంగా బంగ్లాదేశ్ సరాకాలు తెరవగలిగినట్లయ్యింది.

పశ్చిమ పాకిస్తాన్ ఈ గ్రామంనుంచి పాకిస్తాన్ సైనికులను గెంటివేసిన తరువాత అంతకు ముందు పాకిస్తానీయులు ఎగురవేసిన పాకిస్తాన్ జాతీయ పతాకాన్ని పూర్తిగా తొలగించేశారు.

ఖ్వాస్పా ప్రాంతంపై భారత్ దాడి చేసిందట

పాకిస్తాన్ కొత్త ఆరోపణ

కరాచీ, ఏప్రిల్ 19: బాంబులను సైనికులు పట్టుతూ పోర్టు పట్టణం మంచి సాయుధులు అయిన బలగాలు ఏప్రిల్ 16 వ తేదీన పశ్చిమపాకిస్తాన్ సైన్యం దూరంలో పాకిస్థానీయులు ఖ్వాస్పా ప్రాంతం పై దాడి చేశారని పాకిస్తాన్ నేడు ఆరోపించింది.

నాలుగు రోజుల క్రితం పాకిస్తానీ సైనిక దళాలు ఖ్వాస్పాలో జరిపిన గృహదాహాలను, హత్యాకాండను కప్పిపుచ్చుటకే ప్రయత్నంలో పాకిస్తాన్ ఈ ఆరోపణ చేసినట్లుగా కన్పిస్తోంది.

భారత్ జోక్యం పట్ల వివరణ తెలియచేస్తూ ఇస్లామాబాద్‌లోని భారత్ హైకమీషనర్‌కు నేడు ఒక లేఖను అందజేసినట్లు రేడియో పాకిస్తాన్ తెలిపింది.

—o:o—

కోనసీమలో అకాల వర్షాలు

వరి, సపోటాలకు పెద్దనష్టం

అమలాపురం, ఏప్రిల్ 19: కొనసీమలో నిన్న నేడు జరిగిన అకాల వర్షాలవల్ల వరి పంటకు, సపోటా పంటకు బాగా నష్టం వచ్చిందని తెలిసింది. ఈ రెండు పంటలు కోయ వచ్చిన సమయంలో అకాల వర్షాలు కురిశాయి. అనేక ప్రాంతాలలో నాలుగిట్టు నీటిలో మునిగి పోయాయి. అమలాపురంలోని రోడ్లు నీటిలో మునిగిపోయాయి.

ఎస్. జి. ఎం. లు, స్థానిక ప్రజలు చేస్తున్నప్పటికీ నేడు 8 వ రోజు కూడా కొనసాగింది. రోడ్ల పై పెద్ద చెట్లను తొలగించటానికి రా. జి. పరుగుపరి వారుగా వచ్చిన స్థానిక కార్యాలయ సిబ్బంది కార్యకర్తలు శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి వారుక్తి ఆధ్వర్యంలో పట్టణం చుట్టుపక్కల పట్టణం లో పనులు చేశారు. (వ్య. స.)

పశ్చిమ బెంగాల్‌లోకి 2 లక్షల శరణార్థుల రాక

కలకత్తా, ఏప్రిల్ 19 : బంగ్లాదేశ్‌లో పోరాటం ప్రారంభమైనప్పటి నుండి ఇంతవరకు 2 లక్షల మంది శరణార్థులు పశ్చిమ బెంగాల్‌లో ఆశ్రయం పొందుతున్నారు.

వీరిలో 45 వేల మంది ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాలలో ఉంటున్నారు. మిగిలిన వారు వారి స్నేహితులు, బంధువుల గృహాలలో ఉన్నారని రాష్ట్ర పునరావాస మంత్రి శ్రీ బి. పి. మండల్ అన్నారు.

ఉక్కు నగరమైన దుర్గాపూర్‌లోకి లక్షమంది శరణార్థులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నేడు 72 గంటలలోపు మొత్తం నిర్వాసితుల సంఖ్య లక్షకంటే అధికమయ్యే అవకాశం ఉన్నదని అన్నారు.

ఈ ప్రాంతాలు అధికారులు సమావేశాలు నిర్వహించి అధికారులు పరిస్థితిని సమీక్షించారు. శరణార్థులలో 60 శాతం స్త్రీలు, పిల్లలు ఉన్నారు. పురుషులు పనులకోసం, అని అన్నారు.

నిర్వాసిత కేంద్రాలలో కలిగిన సంఘటనలు జరుగుతున్నాయి. 24 పరగణాలు, నదియా, మిడ్నాపూర్, పశ్చిమ దినాజపూర్, జిల్లాలో గురి, కూచ్‌బిహార్‌లలో రాష్ట్ర ప్రభుత్వం 20 శిబిరాలకు పైగా ఏర్పాటు చేసింది. నిర్వాసితులలో అధిక భాగం తిరిగి వెళ్లాలని కోరుతున్నారు అని శ్రీ మండల్ అన్నారు.

బంగ్లాదేశ్ నుండి అధిక సంఖ్యలో నిర్వాసితుల రాకను గూర్చి నేడు యిచ్చిన సమాచారం మంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ అధ్యక్షతన ఉన్న తాత్కాలిక సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి శ్రీ సుబోధ్, దేశీయాంగ కార్యదర్శి శ్రీ గోవింద నారాయణ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీనియర్ సైనిక, పౌర అధికారులు పాల్గొన్నారు.

సమావేశం ఏర్పాటు చేసిన అంశాలను చర్చించటానికి అధికారులు నిరాకరించారు.

—o:o—

లూడియానా, ఏప్రిల్ 19 : పశ్చిమ పాకిస్తాన్ సైన్యం పెట్టిన కాలుష్యం గురించిన వారికి వైద్య సహాయం అందించడం కోసం వైద్యుల బృందాన్ని బంగ్లాదేశ్ పంపించడానికి పంజాబ్ పౌరవైద్య సంఘం తన సంసిద్ధతను తెలిపింది.

గవాస్కర్ డబుల్ సెంచరీ

భారత జట్టు 427 పరుగులకు ఆలౌట్

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ఏప్రిల్ 19: భారత్, వెస్టిండీస్ క్రికెట్ జట్టుల మధ్య యిక్కడ జరుగుతున్న చివరి టెస్టు మ్యాచ్‌లో నేడు ఆరు రోజుల ఆట భోజన విరామ సమయం తరువాత భారత జట్టు తమ రెండవ యిన్నింగ్స్‌లో 427 పరుగులకు అవుటయ్యారు. యువ ఆటగాడు గవాస్కర్ 220 పరుగులు చేశాడు.

భారత జట్టుపై విజయం సాధించాలంటే వెస్టిండీస్ జట్టు 262 పరుగులు చేయాలి. అయితే వ్యవధి బాగా తక్కువగా వున్నందువల్ల యిది వారికి అసాధ్యమనీ డ్రా కాగలదనీ భావిస్తున్నారు.

స్కోరు వివరాలు: భారతజట్టు మొదటి యిన్నింగ్స్— 360, రెండవ యిన్నింగ్స్— 427. వెస్టిండీస్‌జట్టు మొదటి యిన్నింగ్స్— 526.

వెస్టిండీస్ క్రికెట్ జట్టు నేడు తెనిటి విరామ సమయానికి నాలుగువికెట్లు వదిలి 74 పరుగులు చేశారు.

బంగ్లాదేశ్ మంత్రివర్గం

కలకత్తాలో పని చేస్తున్నదన్న వార్తలు ఢిల్లీలో ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: కొత్తగా ఏర్పాటయిన బంగ్లాదేశ్ తాత్కాలిక మంత్రివర్గం కలకత్తా నుంచి తన కార్యకలాపాలను నిర్వహిస్తోందని లేదా ఆ ప్రభుత్వం కేంద్ర కార్యాలయం భారత్‌లో వున్నట్లు వచ్చిన వార్తలు పూర్తిగా కట్టుకథలని అధికార వర్గాలవారు నేటి రాత్రి ఇక్కడ చెప్పారు.

ఈ వార్తలకు ఎలాంటి ఆధారం లేదని వారు అన్నారు.

ప్రజలకు నచ్చకపోతే పార్టీ విధానాలను మార్చాలి

సంస్థా కాంగ్రెస్ నాయకుడు కామరాజ్ ప్రకటన

నాగర్‌కోయిల్, ఏప్రిల్ 19: సంస్థా కాంగ్రెస్ పార్టీ విధానాలు ప్రజలకు ఆమోదయోగ్యం కాకపోతే వాటిని మార్చవలసి వుంటుందని సంస్థాకాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్ నేడు యిచ్చట పేర్కొన్నారు.

సంస్థా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ యిటీవల ఎన్నికలలో పార్టీ ఎందుకు దెబ్బతిన్నదో, ప్రజలు కోరుతున్న మార్పులను తెలుసుకోవటానికి ఎందుకు విఫలమైందో పరిశీలించవలసి వున్నదని అన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రతి గ్రామానికి వెళ్ళి పార్టీని పటిష్టం చేయాలని ఆయన కోరారు.

ఈ జిల్లాలో తమ పర్యటనను రేపటితో శ్రీ కామరాజ్ ముగిస్తున్నారు. ఆయన యితర జిల్లాలలో కూడ పర్యటించి ప్రజల భావాలను గ్రహిస్తారు.

పోలియ తమిళనాడు డి. ఎం. కె. పార్టీ నాయకుడు శ్రీ కె. మనోహరన్ (ఎం. పి.) శ్రీ కామరాజ్‌ను కలుసుకుని ఆయనతో 20 నిమిషాలపాటు సున్నితమైన వ్యక్తిగత సంభాషణలు జరిపారు.

మెహెర్‌పూర్ బంగ్లా సేన స్వాధీనం

షిల్లాంగ్, ఏప్రిల్ 19: కుష్టియా జిల్లాలోని మెహెర్ పూర్ పట్టణాన్ని బంగ్లాదేశ్ విముక్తి సేనలు నేడు తిరిగి వశం చేసుకొన్నాయి. బంగ్లాదేశ్ సేనలు నేడు సాధించిన సువిజయాలలో ఇది ఒకటి. కుష్టియా జిల్లాలో బంగ్లాదేశ్ ప్రభుత్వ కేంద్ర స్థానాన్ని నిర్మించి దానికి పాకిస్తానీ సేనలు చేసిన దాడిని బంగ్లా సేనలు మట్టుపరచాయి. మెహెర్‌పూర్‌కేంద్రాన్ని స్వాధీనం చేసుకొన్న సమయానికి పాకిస్తానీయులు గెంటివేశారు. పాక్ దళాలు రాజధాని అమ్మవున్న అంబాన్‌కేసి తరలిపోవాలి.

మెహెర్‌పూర్ విమానాశ్రయాన్ని స్వాధీనం చేసుకోవడం, బ్యాక్టీరియా సమరకుకోవడం సమస్యలు నేడు సాధించిన మరో రెండు అపూర్వమయిన విజయాలని చెప్పవచ్చు.

వారధి (వారపత్రిక)

పేజీలు: 8 విడిప్రతి: 25 పై సాలుచందా: రు: 12

ఎడిటర్: గౌరవ సంపాదకుడు: పబ్లిషర్:
దివ్యప్రభాకర్ ఆర్. ఎస్. మూర్తి ఎస్. ఎం. రాబిపాటి

చిమర్శలు, సమీక్షలు, కథలు, వ్యాసాలు, జోక్స్ వగైరాలతో వెలువడుతుంది.

వారధి నిర్వహిస్తున్న యువజనశక్తి (సంఘ సేవాసంస్థ) శాఖలు అన్ని పట్టణాల్లో పట్టణాల్లో ఏర్పాటు చేసుకోవచ్చును (గుంటూరు విజయవాడ శాఖలు విస్తృతమైనవి)

అయిదవ గలిగి, కాపీకి రు 2 లు చొ.గ ధరావతు కట్టవలసి ఏబంట్సు అంధ్రప్రదేశ్ అంతటా కావాలి.
(10 కాపీలకు తక్కువ ఏజన్సీ ఇవ్వబడదు)

(పాటకుం కోర్కెపై 8 పేజీలు (25 పై) తో పే నెలనుంచి విడుదల చేయబడ్డాం కనుక 4 పేజీలు (10 పై) లో వారధి వెలువడదు)

చిరునామా: ఫోన్ : 6770
వారధి, చెరుకుపల్లి వారివీధి, అరండల్ పేట, విజయవాడ-2

ప్రకటన

మగుణ ఎంటర్ ప్రయిజెస్ (రిజస్టర్డ్) మున్సిఫ్ కోర్టు, నిడుదవోలు—1

మా పాస్యా పోటీ నెం. 2 యొక్క ముగింపు తేదీని 30—4—71 వరకూ పొడిగించడమైనది. కీ సాల్యూషన్ 7—5—71 తేది అంధ్రప్రభ డైలీలో ప్రచురించబడును.

ఎడ్యుకేషనల్

గవర్నమెంటు పాలిటెక్నిక్, ఉచిత భోజన సౌకర్యం 2 సం.ల రేడియో కోర్సులకు 10 వ తరగతి చదివినవారు 1 రూ ఎం. ఓ. కు ప్రాస్పెక్టస్ పంపబడును

Jawahar Electronics & T. V. Institute, Recognised by Govt Rajagopalachari st, vijayawada.2

శావలెను

మే ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని సెంటర్లలోనూ రాగిమోల్డ్ సిల్స్‌కులు జనరల్ సిల్స్‌కు [illegible], మిక్సా స్టైలిష్ తామా వంస్థకురిస్తా [illegible] రాయలసీమ, తెలంగాణ కోస్తా [illegible] పనిచేయుటకు కావలెను. 20—30 సం. మధ్యవయస్సు కలిగి, 8వ స్టాండర్డు [illegible], P.U.C. మెంకు విద్యార్హత [illegible], పూర్తి అడ్రసుగల 20 స్టా. కవరు [illegible] 24.4.71 తేదీలోగా దరఖాస్తులు [illegible], పి. గ్రుప్, దువ్వూరుపోస్టు కడప జిల్లా [illegible] సమర్పించుట. ఇంటర్వ్యూలోగా ముఖాముఖి [illegible] కాదు. దరఖాస్తు ఏదానికోర [illegible] కరపత్రపై స్వహస్తంగా వ్రాయాలి.

RAJASTHAN STATE LOTTERIES

లోజవారి డ్రా ఫలితములు

డ్రా తేదీ: 17—4—1971

రు. 7,500 ప్రైజు

నెం. D 931060

రు. 500 ప్రైజు పొందిన 9 నెంబర్లు

E 029960 G 660821
J 450022 A 995914
C 728254 F 672193
A 332134 K 613223
B 644261

ఇతర సీరీస్‌లో గల పై నెంబర్లకు టిక్కెట్టుకి రు. 50 వంతున 90 కన్సోలేషన్ ప్రైజులు కూడా గలవు.

డైరెక్టర్,
స్టాల్ వేవింగ్స్ & స్టేట్‌లాటరీస్,
రాజస్థాన్, జైపూరు.

వెస్ట్‌గోదావరి కో ఆపరేటివ్ సుగర్స్ లిమిటెడ్

నూరవ్వ గూడెం, భీమడోలు రైల్వేస్టేషన్.

టెండరు డాకుమెంట్ల అమ్మకము

భీమడోలు నరిమాణము (నూరవ్వగూడెం) వద్ద గల షుగర్ ఫ్యాక్టరీ, వెస్ట్‌గోదావరి కో ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, భీమడోలు 1250 M T D కి సంబంధించిన సివిల్ అండ్ స్ట్రక్చరల్ పనులకు గాను లోగడ ప్రకటించిన టెండరు నోటీసుకు దరిమిలా టెండరు డాకుమెంట్ల అమ్మకములు గావించి తేది పొడిగించబడినది. టెండరు డాకుమెంట్లు 21—4—71 నుండి 27—4—1971 వరకు అమ్మబడును

క్ర నెం	పని పేరు	సివిల్ వర్కు	స్ట్రక్చరల్ & ట్యూబులర్ ట్రస్సెస్ పనులు 1 & 2
1	షుగర్ ఫ్యాక్టరీ మెయిన్ బిల్డింగ్	రు. 30	రు. 50
2	షుగర్ గోదావరులు రెండు	10	15
3	స్టోర్ మరియు వర్క్‌షాపు	5	10

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు
ఏలూరు—2 (ఎ పి)
తేది 15—4—1971

(సం) కె. సూర్య రాయణ:
చైర్మన్
కమిటీ ఆఫ్ పర్చేస్ ఛాయర్మన్.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

No. 5/1971 of 14—4—71

సికింద్రాబాద్ మరియు విజయవాడ మధ్య మైక్రోవేవ్ లింక్ నిర్మాణ నంబంధముగా ఈ క్రింద తెలిపిన పనులకు 11—5—1971 సా. 3 గంటల వరకు డివిజనల్ ఇంజినీర్, డబ్లింగ్, విజయవాడవారు సీలు వేసిన టెండర్లు స్వీకరించెదరు.

ప పి పేరు	నుమారు విలువ	ధరావతు
	రూ.	రూ.
1. (ఎ) విజయవాడ—హైదరాబాద్ ట్రంక్‌రోడ్ మైల్ 200/2 వద్ద జగ్గయ్యపేట నదీమానమున గల కొండ ఓరమున నిర్మించిన నుడ్డేశించిన పెట్రోల్ స్టేషన్ (రెండు అంతస్థుల భవనము)కు అంటిన్నట్టు పనిపేరు పొందేటట్టు—		
(బి) పై లెక్కించిన కొండ పొడుగు వద్ద నిర్మించిన నుడ్డేశించిన సిబ్బంది గృహములు (టైపు 1 2 యూనిట్టుగల ఒక బ్లాకు, టైపు II 2 యూనిట్టు గల ఒక బ్లాకు).	3,00,000	7,500

ఈ క్రింది సంతకపుదారునినుండి పొందిన నిర్ణీత ఫారములలోనే టెండర్లను దాఖలు చేయవలెను. టెండరు ఫారములను స్పష్టంగా తీసుకొనుటకు పోస్టు ఒకటికి రు. 10 వంతున చెల్లించి 10—5—1971 మధ్యాహ్నం 3 గంటల వరకును, పోస్టు ద్వారా పొందుటకు రు. 12 లను చెల్లించి 4—5—1971 వరకును టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారములు బదిరుగు డివిజనల్ ఇంజినీర్, డబ్లింగ్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ సాధారణ్ బుక్స్, విజయవాడ వార్తకు గాని లేక ఈ రైల్వేకు చెందిన ఏ స్టేషన్‌మాస్టరుకుగాని చెల్లించి దరిమిలా పొందిన రశీదును టెండరు ఫారంతో కూడ పంపు దరఖాస్తుతో జతపరచవలెను. ఈ కార్యాలయములో టెండరుఫారముల కొరకు ఎట్టి రుసుములు తీసుకోబడవు. ఈ డబ్బును ఎట్టి పరిస్థితులలో తిరిగి ఇవ్వరు. ధరావతు డబ్బును 11—5—71 తేది మధ్యాహ్నం 1 గంట లోగా చెల్లించవలెను. టెండర్లు 11—5—1971 తేది సా. 3—30 గంటలకు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో తెరువబడును.

డివిజనల్ ఇంజినీర్,
డబ్లింగ్, విజయవాడ.

pub 27/71—72

దారిద్ర్యం, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి సత్వర కృషి

లఘుపరిశ్రమలపై ఆఫ్రో-ఆసియన్ దేశాల సభకు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి వి.వి.గిరి పద్యోధ

ప్రస్తుత పరిస్థితులలో సహజంగా నెలకొనివున్న సంఘర్షణ, అర్థిక ఒత్తిడులద్వారా దారిద్ర్యం, నిరుద్యోగ సమస్యలను యుద్ధ ప్రాతిపదికపై సత్వరంగా పరిష్కరించవలసిన అవశ్యకత ఎంతైనా కలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ ఆఫ్రో—ఆసియన్ దేశాల మహాసభలో పేర్కొన్నారు.

ఉపాధి కల్పనకు తోడ్పడే పారిశ్రామిక కార్యక్రమాల ద్వారా మిగులు అంగబలాన్ని వినియోగించేందుకు, ఉపాధి అవకాశాముల కల్పనకు భారత, ఇతర ఆఫ్రో ఆసియన్ దేశాలు తమ వనరులన్నింటిని సమీకరించవలసి ఉన్నదని, రాష్ట్రపతి లఘుపరిశ్రమలపై ఆఫ్రో ఆసియన్ దేశాల ద్వితీయ మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ వివరించారు.

ఆయిదు రోజులపాటు జరిగే సభలో సోషియలిస్ట్ యూనియన్‌సహా 25 ఆఫ్రో—ఆసియన్ దేశాలు, సమితి పారిశ్రామిక అభివృద్ధి సంస్థ, ఆసియా, ఆఫ్రికా ఆర్థిక సహకార సంస్థ వంటి ఆరు అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నవి.

విస్తృత ప్రాతిపదికపై సామాన్య ప్రజలకు ప్రయోజనకరమైన ఉపాధి అవకాశాల కల్పనకుగాను లఘు పరిశ్రమల అభివృద్ధికి పెద్ద ఎత్తున కార్యక్రమం రూపొందించడం ముఖ్యమని శ్రీ గిరి అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మొలువుబిల్‌పాక్ పౌధురి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలు, పర్వమాన దేశాల మధ్యనేకాక, పర్వమాన దేశాలు తమ మధ్య కూడా సంయుక్త పరిశ్రమల స్థాపన సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి, బదిలీ, మార్కెటింగ్ అభివృద్ధి, కాంట్రాక్టు బట్టుదారా అభివృద్ధి విషయమై ఆఫ్రో—ఆసియన్ దేశాల మధ్య సహకారం అభివృద్ధికి ఎర్పరులను ఈ సభవారు సిఫార్సు చేయాలని కోరారు.

రాష్ట్రపతి ప్రారంభోపన్యాసం చేస్తు అన్ని ఆఫ్రో—ఆసియన్ దేశాలలోను నిరుద్యోగులు ఉపాధికల్పన పెద్ద సమస్య అయిందని అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి దృష్ట్యా సన్నమాన దేశాలకు లఘు పరిశ్రమలవల్ల ప్రత్యేక ప్రయోజనం కలదని ఆయన చెప్పారు.

పర్వమాన దేశాల్లో పెట్టుబడి తక్కువ స్థాయిలో ఉండే కారణంగా పెట్టుబడి వనరుల కొరత ఉంటుందని, తక్కువ పెట్టుబడి ఖర్చుతో అభివృద్ధికి అవకాశాల కల్పనలో లఘుపరిశ్రమలు ఉత్తమమైన సాధనమని ఆయన అన్నారు. పైగా స్వదేశి పెట్టుబడి వనరుల సమీకరణకు కూడా లఘు పరిశ్రమలు తోడ్పడతాయని, ఈ పరిశ్రమలు లేని పక్షంలో ఆ వనరులు వినియోగింపజగకుండా ఉంటాయని ఆయన అన్నారు.

సాంఘిక వ్యయంతో కూడిన అర్థికాభివృద్ధి సాధనకు పరిశ్రమల వికేంద్రీకరణ ముఖ్యమని, లఘు పరిశ్రమలవల్ల ఇది సాధ్యమవుతుందని కూడా శ్రీ గిరి తెలిపారు.

పర్వమాన దేశాలలో పెట్టుబడి పనులు మాత్రమేకాక, నిర్వాహక, సాంకేతిక నైపుణ్యం కూడా కొరతగా ఉందని ఆయన చెప్పారు. భారతలోని లఘుపరిశ్రమలు వాటి సామర్థ్యాన్ని, సౌలభ్యాన్ని నిరూపించినవని ఆయన చెప్పారు.

భారతలోని మొత్తము వార్షిక పారిశ్రామిక కోత్పత్తిలో 360 కోట్ల మేరకు లఘు పరిశ్రమల రంగం ద్వారా ఉత్పత్తి అవుతున్నదనీ, 63 లక్షలమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని ఆయన అన్నారు.

1969—70 లో దేశ పారిశ్రామిక ఉత్పత్తిలో 10 శాతం పైగా ఎగుమతి చేసిన 650 ఉత్పత్తి సంస్థలలో 413 లఘుపరిశ్రమల రంగానికి చెందినవని, అనాడు ఈ సంస్థలు 20 కోట్ల రూపాయల మేరకు సరుకులు ఎగుమతి చేసినవని ఆయన అన్నారు.

దేశీయ మార్కెట్టుకు మాత్రమేకాక, విదేశీ మార్కెట్టుకుకూడా తగిన విధంగా వస్తూత్పత్తి చేయగల సాంకేతిక నైపుణ్యం తమ లఘుపరిశ్రమలుకూడా సంపాదించిన వదరరలో ఏకాంటే సందేహం లేదని, శ్రీ గిరి అన్నారు.

ఆఫ్రో—ఆసియన్ ప్రాంతంలో లఘు పరిశ్రమల అభివృద్ధికి భారత తోడ్పాటును గురించి శ్రీ గిరి వివరించారు. ఈ ప్రాంతంలో లఘు పరిశ్రమల సత్యరాభివృద్ధికి నివేదికలు, కార్యక్రమాలు రూపొందించడానికి సాంకేతిక, ఆర్థిక పరిశీలక బృందాలను భారత్ పంపిస్తుందని, ఆయన చెప్పారు. భవిష్యత్తులో కూడా ద్వైపాక్షిక, త్రైపాక్షిక ప్రాతిపదికపై అన్నివిధాల భారత్ సహకరించగలదని ఆయన తెలిపారు.

సిలిగురికి రెండు విమానాల రాక

బెంగాల్‌పై లక్షల్ని దండించినట్టు వార్త

మ్యాడిక్షి, ఏప్రిల్ 19: సిలిగురిలోని బాగ్‌డోగ్రాలో రెండు రోజుల క్రితం రెండు పాక్ వైమానిక గల విమానాలు దిగినట్టు, పట్నపు వార్తలను అధికారి ఎర్పరంచారు ధృవీకరించలేక పోయినట్టు.

పశ్చిమ్ పరగణాలలో గల బెంగాలీ పైలట్లు రెండు విమానాలను అక్కడ దింపినట్టు కొన్ని వర్గాలు ప్రచురించాయి.

జిల్లాలలో ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె పరిస్థితి

గుంటూరు

గుంటూరు, ఏప్రిల్ 19 : ఎన్. జి. ఓ.లు సమ్మె ఇవాళ 8వ రోజు ప్రశాంతంగా కొనసాగింది. నేడు జరుగుతాయని ప్రకటించిన 1వ తరగతి కామన్ పరీక్షలు తిరిగి వాయిదా పడ్డాయి. గత మూడు రోజులుగా ఆఫీసు దిపోవ పర్వాలు పడడం వల్ల పారిశుద్ధ్య పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. ఇవాళ పరిస్థితి మరింత భారీ ఎర్పరం కుదిసింది. పరిశుభ్రం పని చేయించడానికి ప్రత్యేకంగా కూలివారిని నియమించడానికి నాలుగు రోజుల నుంచి జరుగుతున్న ప్రయత్నం ఫలించ లేదు.

పూసపాటిరేగ

పూసపాటి రేగ, ఏప్రిల్ 19 : విశాఖ జిల్లా పూసపాటి రేగలో ఎన్. జి. ఓ. లు, ఉపాధ్యాయులు, పంచాయితీరాజ సిబ్బంది నాలుగవ శ్రేణి ఉద్యోగులు కంటింజెన్సీ సిబ్బంది 12వ తేదీనుండి నిరవధిక సమ్మె సాగిస్తున్నారు.

ఇచ్ఛాపురం తాలూకా

ఎన్. జి. ఓ లు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19 : ఇచ్ఛాపురం తాలూకా ఎన్. జి. ఓ. లు పంచాయితీరాజ సిబ్బంది నాలుగవ శ్రేణి. కంటింజెంటు సిబ్బంది మొత్తానికి 98 శాతం సమ్మెలో పాల్గొన్నారని తెలుస్తున్నది. సమ్మె ప్రశాంతంగా సాగుతున్నట్టు కన్వీనర్ శ్రీ కొంగిరి రాజు తెలియజేస్తున్నారు.

ఇచ్ఛాపురం సమితి

ప్రాథమికోపాధ్యాయులు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19 : ఇచ్ఛాపురం ప్రాథమికోపాధ్యాయులు 350 మంది ఉద్యోగులు సంయుక్త నిరవధిక సమ్మెలో 17వ తేదినుండి పాల్గొంటున్నారని సమాచార కార్యదర్శి శ్రీ ఎ. కేశవరావు తెలియజేస్తున్నారు.

తిరువూరు

తిరువూరు, ఏప్రిల్ 19: రాష్ట్ర ప్రభుత్వ ఎన్. జి. ఓలు నాలుగవ శ్రేణి సిబ్బంది, మహిళా కార్యకర్తల సమ్మెలో పాల్గొంటున్నారు.

నర్సారావుపేటలో ఎన్. జి. ఓల సభ

నర్సారావుపేట, ఏప్రిల్ 19 : నరసరావుపేటలో స్థానిక ఎన్. జి. ఓ. భవనంలో ప్రభుత్వ ఉద్యోగుల సత్య కార్యాచరణ సమితి ఆధ్వర్యములో జరిగింది. పట్టణ కోర్టు కాంట్రాక్టు ఆధ్యక్షుడు శ్రీ ఎక్కల కనకయ్య, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పేరూరి బ్రహ్మానందం, స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ కొత్తూరి వెంకటేశ్వరులు, మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ చేకే స్వామి, జిల్లా భారతీయ జనసంఘం కార్యదర్శి శ్రీ బి. రమేంద్రనాథ్, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల న్యాయమైన కోరికలను వెంటనే తీర్చవలసినదిగా రాష్ట్రప్రభుత్వమును కోరుతూ ఉపన్యసించారు.

జీవిత బీమా సంస్థ, బ్యాంకులు, రోడ్డు రవాణా సంస్థ, విద్యుత్ సంఘం, పోస్టు టెలిగ్రాఫ్ ఉద్యోగుల సానుకూలు, ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన కోరికలను వల సంఘాలు, వారి కోరికలను వెంటనే తీర్చ వలసినదిగా ప్రభుత్వమును కోరుతూ ప్రసంగించారు.

ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ పి. వెంకటయ్య, తాలూకా ఎన్. జి. ఓ. ల అధ్యక్షుడు శ్రీ ఎన్. సుబ్బారావు, టీచర్ల సంఘముల నాయకులు శ్రీ పార్థసారథి, శ్రీ లోకనాథం, ఉద్యోగుల న్యాయమైన కోరికలను గురించి వివరముగా మాట్లాడారు.

ఈ సభకు తాలూకా ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కె. నాగభూషణం అధ్యక్షత వహించారు. రెండు వేలకుపైగా ప్రజలు, ఉద్యోగులు ఈ సభకు హాజరయినారు.

ఒంగోలు

ఒంగోలు, ఏప్రిల్ 19: ఒంగోలులో ఆసుపత్రి పిట్టబిడికూడా సమ్మెలో చేరాలు. ఆసుపత్రులోని రోగులను ఖాళీచేశారు. సమ్మె మూడోరోజుపాళ్ళు అయిప్రదంగా సాగుతున్నది. (స్వ.వి.)

ఉద్యోగుల సమ్మె పరిష్కారానికి కృషి

శ్రీ కూచిబొట్ల విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 19: రాష్ట్ర శాసన సభలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులను, మున్సిపల్ కమ్యూనిటీ జిల్లా పరిషత్ అధ్యక్షులను సమావేశపరచి ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర, క్రిస్టియన్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కూచిబొట్ల సత్యనారాయణ అర్థిస్తున్నారు.

న్యాయబద్ధమైన పౌరులు, శాసన సభ్యులు కూడా ప్రభుత్వంపైన ఒత్తిడి తెచ్చి సమస్యను వెంటనే పరిష్కరింపచేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

అతి ముఖ్యమైన తాత్కాలిక సహాయం నిమిత్తం పాత్రతం చర్చించడము అంటూ సంయుక్త కార్యసాధన సమితితో సంప్రదింపులకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే అనే చెప్పటం నిజాయితీతో చెప్పినమాటకాదన్నారు.

డబ్బు లేదని, జాతీయ సగటు ఆదాయం కన్న ఉద్యోగుల వేతనాలు ఎక్కువే అని, వేతనాలు ఎక్కువ చేస్తే వాటితోపాటు ధరలు కూడా ఎక్కువ అవుతాయని ప్రభుత్వం మందుగానే చేసే వాదనలు అర్థరహితమైనవి అన్నారు.

ఉద్యోగుల సమ్మెకు పరిష్కారం సాధించాలి

ముఖ్యమంత్రికి శ్రీ అన్నదాత మాధవరావు విజ్ఞప్తి

ఆంధ్రప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 19: ప్రభుత్వ సిబ్బంది సంఘాల ప్రతినిధులను తాము చర్చలకు ఆహ్వానించి వారికి తగువిధంగా వివరించి సమంజసమైన పరిష్కారాన్ని రాష్ట్ర ఆర్థికపరిస్థితి దృష్టిలో పెట్టుకొని వారికి యిస్తించుగలరని కోరుతున్నాను అని రాష్ట్ర శాసనసభలోని జనసంఘం వర్గ నాయకుడు శ్రీ అన్నదాత మాధవరావు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి నేడు ఒక లేఖ వ్రాస్తూ తెలియజేశారు.

వారి లేఖలో ఈ క్రింది అంశాలు కూడా ఉన్నాయి:

ప్రభుత్వ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెవల్ల పరిపాలనలో ప్రతిష్టంభన ఏర్పడింది. న్యాయ స్థానాలలో ఏవి సరిగా జరుగడం లేదు. ఆర్థికమైన నానాదేపింకు ఆటంకం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో బాటు జీతభత్యాలు తాత్కాలిక పరిహారం ఉద్యోగులు లభిస్తున్నారు. ప్రక్క రాష్ట్రాల వారు కూడా వీరి విషయం పర్యవేక్షణ చేశారు. ఇది సరిగా పరిష్కారం చేయకపోవడం వల్ల సమ్మెలోకి దిగుతోంది. వెంటనే ఈ సమ్మెను పరిష్కరించకపోతే ప్రజలు చాల యిబ్బందులు పడవలసి వస్తుంది. పెద్ద ఉద్యోగుల సంఖ్యను పెంచకుండా తగ్గించాలి. ఎవరికి చోటు వ్యాయ స్థానాలు తీసివేయాలి. వీరి ఇంజనీరులు, జిల్లా రెవెన్యూ అధికారుల సంఖ్య తగ్గించాలి. ఈ సమస్య పరిష్కరించి సబ—కోర్టులను పెంచాలి. సమస్యపరిష్కారంలో కూడా హామీలు రావాలి. దురాలగ్గించి పాడుపు చెరుకుని ఆదాయం పెంచుకొని ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను పరిశీలించాలి. ప్రజలు పడుతున్న పాట్లు చూసి ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో ఒక పరిష్కారాన్ని సాధించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రంగోపాలరెడ్డి ఎం. సి.

ప్రభుత్వోద్యోగులు కొనసాగిస్తున్న సమ్మె ఫలితంగా కాగజనగర్ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం.రంగోపాలరెడ్డి వ్యక్తపరచారు.

అయితే తెలంగాణా ప్రజానీకం ఈ ఉద్యమంలో చేరవద్దనీ, వారు పెట్టిన కోరుతున్న అంశం జ్ఞప్తికి ఉంచుకోవాలని ఆయన పెర్కొనడం జరిగింది.

వాలుగున్నర లక్షల మంది ప్రభుత్వోద్యోగుల సమస్యలపై పోరాటం సాగిస్తున్నారు.

ముఖ్యమంత్రికి శ్రీ పూల సుబ్బయ్య ఎం. ఎల్. ఎ. విజ్ఞప్తి

మార్కాపురం, ఏప్రిల్ 19 : బస్ గెజిటెడ్ ఉద్యోగుల సమ్మె ఎడల సానుభూతితో వ్యవహరించక ప్రభుత్వం మనుపం వహించడం శోచనీయమని శాసనసభ్యులు శ్రీ పూల సుబ్బయ్య తెలియజేస్తున్నారు. సమ్మెవల్ల ప్రజలు యిబ్బందులకు గురవుతున్నారని, పారిశుద్ధ్యం బాగా దెబ్బతిన్నదనీ కూడా ఆయన పేర్కొంటున్నారు.

సమ్మె ఇలా కొనసాగకుండా వెంటనే పరిష్కరించవలసినదిగా కోరుతూ ముఖ్య మంత్రికి, ఆర్థికమంత్రికి, ప్రధాన కార్యదర్శికి శ్రీ సుబ్బయ్య తంతి ఇచ్చారు.

కాకినాడ

కాకినాడ, ఏప్రిల్ 19 : రాష్ట్ర ప్రభుత్వ నాన్ గెజిటెడ్ సిబ్బంది తదితర ఉద్యోగుల జరుపుతున్న సమ్మె ప్రశాంతంగా సాగుతున్నది. ఇక్కడి ప్రభుత్వ కార్యాలయాలలో పాలకయ్య ఉద్యోగుల పక్ష చెప్పుకోదగినంగా లేదు. సాధ్యమైనంత మేరకు పట్టణ పారిశుద్ధ్యం పరిరక్షణను స్థానికసంఘం కమిషనరు శ్రీ ఆర్. ప్రసాదరావు, ఆరోగ్య అధికారి శ్రీ జి. పల్లంరాజు, మునిసిపల్ ఇంజనీరు శ్రీ పి.పి.వి. సత్యనారాయణలు చర్యలు తీసుకుంటున్నారు. రోజువారీ కూలీలతో పారిశుద్ధ్య లోపాలు సమ్యమైన రోడ్లు, సివిలా రోడ్లు, కూడలులలోపల అక్కడక్కడ జరుగ చేయబడ్డాయి. రాత్రి అందు మార్కెటులను శుభ్రపరుస్తున్నారు.

స్థానికసంఘం అధ్యక్షుడు శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి మునిసిపల్ కమిషనర్ శ్రీయుతులు గడ్డం వెంకట్రావు, కొత్త పల్లి సత్యనారాయణరావు, జ్యోతుల అప్పారావు, సింగాబత్తుల సత్యనారాయణమూర్తి అనే గాంధి, పల్లి సత్యంలు పర్యవేక్షణ జరుపుతున్నారు. పారిశుద్ధ్యం పనివారిని పనిలోకి చేర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. అంటే ప్రయత్నాలు ఫలించ లేదు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య పరిస్థితి శ్రద్ధగా గమనిస్తున్నారు. ప్రభుత్వ అమాత్యులతో డాక్టర్లు, వర్కింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు.

ఉద్యోగుల సమ్మె; పట్టణ పారిశుద్ధ్యము

విజయవాడ పౌరుల స్వచ్ఛంద కార్యక్రమము

విజయవాడ, ఏప్రిల్ 19: ఉద్యోగుల సమ్మె ఉధృతంగా దిగ్విజయవంతమవుతూ ప్రసంగించబడుతూ ఉన్నప్పుడు ఎర్రబస్సులో ఎక్కడ ఆరోపణలు ఉయలుబడిన్నట్టు కనిపిస్తోంది. అంటే సమస్యలో అధికారులు గాని, ఎమ్మెల్యేలు కొన్నట్టు గాని నిమ్మలో నిరాశ్రయులుగా కూర్చున్నారని అనుకుంటే ఉంటోంది ఆశ్చర్యం ప్రకటిస్తున్నాను.

నేత వారం రోజుల సమ్మె మూలంగా రోడ్లు పూడ్చబడ్డాయి, మురుగు కాలువలు శుభ్రం చేసే వారు లేక పట్టణం అంతా దుర్గంధభూయిష్టమై, మురికికి చిత్తడిదారాలకి నిలయమయింది. ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి యీ రోజు కొంత ప్రయత్నం కనిపిస్తోంది.

అధికారుల ప్రయత్నం

వేరే యితర కార్మికులు రావలని వారిచేత పట్టణ వీధులు, మురికి కాలువలు శుభ్రం చేయించాలని జిల్లా కలెక్టరు, పోలీసు, పబ్లిక్ వర్క్స్‌శాఖ అధికారులు పూనుకున్నట్టు కనిపిస్తోంది. ఈ రోజు 20 మంది కార్మికులు మా ఎదురై ముందుకు వచ్చారు. వారికి మద్దతుగా పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయబడింది.

రోటరీ క్లబ్

ఈ రోజు సాయంత్రం రోటరీ ఆడిటోరియంలో రోటరీక్లబ్ సమావేశం అయిన తరువాత రోటరీక్లబ్ సభ్యులు పట్టణ పారిశుద్ధ్యాన్ని తీవ్రంగా ఆలోచించారు. వారంతా ఏడుగురు పట్టుకొని రోడ్లు బాగు చేయటానికి తమ సంసిద్ధతను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రేపు సాయంత్రం 1 వ టర్నర్ లోని సామరంగం చౌకు సమీపంలోని మాదరవేకెట్ మొదట ప్రారంభం చేయాలని నిశ్చయించారు.

పౌర నమావేశం

పట్టణ పారిశుద్ధ్యము రోజురోజుకు దిగజారి పోతున్నందున కొరుల కర్తవ్యమును గురించిఅలోచించటానికి రేపు(20—4—71) సాయంత్రం 5 గంటలకు గవర్నరు పేట లోని దివ్యజ్ఞాన సమాజ మందిరంలో పౌరుల సమావేశం జరుగుతుంది. సమావేశకర్త, విజయవాణి సంపాదకులు శ్రీ మల్లుల శ్రీరాం మూర్తి ప్రకటిస్తున్నారు.

కృష్ణాజిల్లాలో 8 వ రోజుగా సమ్మె

బందరు, ఏప్రిల్ 19: రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె ఎనిమిదవ రోజుగా నేడు కూడా కొనసాగింది. కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయం పర్సాల వారి ప్రకారం జిల్లాలో నేడు 6910 మంది మూడవ తరగతి ఉద్యోగులలో 140 మంది ఉద్యోగులకు హాజరయినవారు. 180 మంది డ్రయివర్లలోను 70 మంది పనికి వచ్చారు. ఆ విధంగా జిల్లాలో 10.5 శాతం మంది పనికి హాజరయినారు. బందరులో నేత వారంలో పనికి హాజరయిన ఇద్దరు మూడవ తరగతి ఉద్యోగులు కూడా నేడు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎనిమిది మంది కాంపౌండర్లలోను నేడు ఇద్దరే పనిలోకి వచ్చారు. పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

బందరులో వర్షం

బందరులో నేటి ఉదయంనుంచి ఉరుము లతో కూడిన జల్లులు పడుతున్నాయి. ఆకాశం మేఘావృతమయి వున్నది. చిన్న ఉదయం భారీవర్షం కురిసింది. పారిశుధ్యపు పనివారి సమ్మె నమూలంగా వీధులలో పేరుకుపోతున్న చెత్త కుప్పలు, వీధులలోకి ప్రవహిస్తున్న మురుగునీరు పట్టణమంతా దుర్గంధాన్ని వ్యాపింపజేస్తున్నాయి. (స్వ. వి.)

ప్రజలు యిబ్బందులకు గురవుతున్నారని, పారిశుద్ధ్యం బాగా దెబ్బతిన్నదనీ కూడా ఆయన పేర్కొంటున్నారు.

సమ్మె ఇలా కొనసాగకుండా వెంటనే పరిష్కరించవలసినదిగా కోరుతూ ముఖ్య మంత్రికి, ఆర్థికమంత్రికి, ప్రధాన కార్యదర్శికి శ్రీ సుబ్బయ్య తంతి ఇచ్చారు.

తాడేపల్లి

పట్టణ పారిశుద్ధ్యము

పనివారు సమ్మెలో పాల్గొనడం

తాడేపల్లి, ఏప్రిల్ 19: ఉద్యోగుల సమ్మె ఉధృతంగా కొనసాగుతూ ప్రసంగించబడుతూ ఉన్నప్పుడు పట్టణ పారిశుద్ధ్యపు పనివారు సమ్మెలో పాల్గొనడం జరిగింది. ఈ రోజు ఉదయం నుంచి పట్టణంలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. ఈ పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

బందరులో వర్షం

బందరులో నేటి ఉదయంనుంచి ఉరుము లతో కూడిన జల్లులు పడుతున్నాయి. ఆకాశం మేఘావృతమయి వున్నది. చిన్న ఉదయం భారీవర్షం కురిసింది. పారిశుధ్యపు పనివారి సమ్మె నమూలంగా వీధులలో పేరుకుపోతున్న చెత్త కుప్పలు, వీధులలోకి ప్రవహిస్తున్న మురుగునీరు పట్టణమంతా దుర్గంధాన్ని వ్యాపింపజేస్తున్నాయి. (స్వ. వి.)

కెనరా బ్యాంకు సిబ్బంది వివాదంపై పరిష్కార్తృత్వం

కేంద్రం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశం

(ఆంధ్రప్రతినిధి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19 : ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ విధానంపై కెనరా బ్యాంకు యాజమాన్యానికి, సిబ్బంది సంఘానికి మధ్య వచ్చిన వివాదాన్ని పరిష్కార్తృత్వం నిమిత్తం పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించరాదన్న నిర్ణయాన్ని తగిన పరిశీలనకవలసిందని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

బ్యాంకు సిబ్బంది సంఘం దాఖలుచేసిన రిట్‌పై తీర్పునిస్తూ న్యాయమూర్తి శ్రీ అల్లాడి సుబ్బారావు పై ఆదేశమిచ్చారు.

రాంకో ఆఫీసర్ల (నాలుగవ గ్రేడు) ఉద్యోగులకు పిర్యాదు ఫారంలో 75 శాతం ప్రమోషన్ ద్వారాను, మిగతా 25 శాతం నేరుగా జరిపే రిక్రూట్‌మెంట్ ద్వారానుభర్తీ చేయడానికియాజమాన్యానికి, సిబ్బందికి యిదివరలో ఒప్పందం కుదిరింది. నేరుగా రిక్రూట్‌మెంట్ జరిపే 25 శాతం ఉద్యోగాల విషయంలో అభ్యర్థి కావలసిన బ్యాంకు ఉద్యోగ ఉద్యోగానికి రాజీనామా చేయాలన్న నిబంధన వివాదానికి కారణం

రాజస్థాన్ స్టేట్ లాటరీస్‌వారు మీ అదృష్టం పరీక్షించుకొనండి
మొదటి దశా : గొప్ప బహుమతి
1 వ బహుమతి ... 16 లక్షలు
10 సీరీసుకు కలిపి రు. 11-25 ఎం. ఓ. సంపండి. మీకు అర్థ టికెట్టు 100 టిక్కెట్టు గల ఒక సిండికేట్ టిక్కెట్టు కూడా సరిసంగా పంపబడును. ఇతర స్టేట్ లాటరీ టిక్కెట్టు కూడా లభించును.
అదేవిధంగా 10 సీరీసుకు పోస్టేతరాలు రు. 11-25. సిండికేట్లకు మంచి కమిషన్. మా దగ్గర టిక్కెట్టు కొని తక్కువ బహుమతులు గెలవండి.
STATES LOTTERIES CENTRE,
36, Mooker Nallamuthu Street, Madras-1. Phone: 20655

FOOD CORPORATION OF INDIA

గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామములో ఆదునిక విధానం మరి కవమములు కల్పించబడును. పి పి డబ్ల్యు డి/ఎం. ఇ. ఎస్/రాష్ట్ర పి డబ్ల్యు డి/ రైల్వేలు అనుభవము గలిగిన కాంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ : రు. 9,20,110/—

టెండరు డాకుమెంట్లు మరియు పూర్తి వివరములకు ఎక్జిక్యూటివ్ ఇంజినీర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీసు, 10—2—2 పి. పి. గార్డెన్స్, హైదరాబాదు—4 వారికి రూ. 15 లను తిరిగి ఇవ్వరు వద్ద 18 మే 1971 వరకు ఉదయం 10 గంటలకుండి సా. 5 గంటలలోపు చెల్లించి పొందవచ్చును.

టెండరు అంచనా విలువలో 2½ శాతమును దరావతుగా డిమాండు డ్రాఫ్టు రూపంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్యారంటీ లేక షెడ్యూల్డు బ్యాంకు నుండి డిపాజిట్ సర్టిఫికేట్ రూపంలో రీజనల్ మేనేజరు, ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు వారి పేరున ప్రతి టెండరుకు జతపరచి పంపవలెను. దరావతు జతపరచని టెండర్లు పరిశీలించబడవు.

టెండర్లు సీలుచేసిన కవర్లలో 20 మే నెల 1971, తేది సా. 3 గంటలలోగా ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ వారికి అందవలెను. వీటిని అదే రోజు సాయంత్రం 3—30 గంటలకు తెరవబడును.

ఉద్యోగుల సమ్మెకు పంచాయితీ సిబ్బంది సానుభూతి

సమ్మె : పర్తిగా జయప్రదం అయిందని శాసనసభ్యులు నిరంజనరావు ప్రకటన

నెల్లూరు, ఏప్రిల్ 19: కృష్ణా జిల్లాలో తాలూకా స్థాయిలలో ఉద్యోగుల సమ్మె నాటికి సగానికి పైగా జయప్రదం అయిందని పశ్చిమ కృష్ణా ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి సభ్యులు శ్రీ కె. దాసి నాయుడు ప్రకటిస్తున్నారు.

నిన్నటితోనే అటు యిటు చెదరిపోయిన ఒకరిద్దరు ఉద్యోగులుకూడా యీ రెండవ రోజు సమ్మెలో పాల్గొన్నారని అందువల్ల జిల్లాలో యీ రోజు ఉద్యోగం లో 99 శాతం సమ్మెలో పాల్గొన్నారని అయన స్పష్టం చేశారు.

విద్యాశాఖ సిబ్బందిలో ఉద్యోగుల

కృష్ణా నెల్లూరు, గుంటూరు జిల్లాల ఉద్యోగులందరు సమ్మెలో పాల్గొన్నారని ఇతర జిల్లాలందలి పరిస్థితులు అంతగా చూచ్చర్చాలను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ సబార్డినేట్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ వి. రామారావు తెలియ చేశారు.

విజయవాడలో ఆంధ్రప్రదేశ్, సర్వీస్ లాండ్‌రీకార్మికుల సంఘం సభ్యులు 240 మంది సమ్మెలో పాల్గొన్నారని, నిర్బంధాన్నిడి పిబ్బందిలో 90 శాతం సమ్మెలో పాల్గొన్నారని శ్రీ కె. దాసి నాయుడు పేర్కొన్నారు.

బూరగడ్డ నిరంజనరావు ప్రకటన

రాష్ట్రంలో ఉద్యోగుల సమ్మె నూరు శాతం జయప్రదమైందని శాసన సభ్యులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు ప్రకటిస్తున్నారు. ప్రభుత్వ అనుచరులలో ఎవే కాలు విపరీతంగా తగ్గిపోయాయని న్యాయ మూర్తులు, మేజిస్ట్రేటులు పోలీసు కాని స్టేబుళ్ళు సహకరించటంలో నిర్లక్ష్యిస్తున్నారని ఆ ప్రకటనలో పోలీ యిచ్చారు. నిజంగా చూస్తే లెంచిగుమాస్తాలు, డప్పీదారులువలె చేస్తున్నారని అయన పేర్కొన్నారు.

మరో రెండు రోజుల పాటు యింత ఉధృతంగా యీ సమ్మె కొనసాగితే పరిపాలనా యంత్రాంగం యావత్తు స్తంభించి పోక తప్పదని అయన ముఖ్యమంత్రిని హెచ్చరించారు. శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్నందుకు వారిని అభినందించారు. రాష్ట్ర క్షేమం దృష్ట్యా ముఖ్యమంత్రి సమ్మెదారులలో పరిష్కారం ప్రతిపాదనలు కొనసాగించాలని కోరుతూ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

గ్రామ పంచాయతీల మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం

రాష్ట్ర ఉద్యోగులు 12వ తేదీ నుండి నిర్వహిస్తున్న సమ్మెలో గ్రామ పంచాయితీ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అనివార్య కారణాలవల్ల పాల్గొనలేక పోతున్నందుకు విచారం ప్రకటించి సమ్మెదార్ల పట్ల తమకు సంపూర్ణమైన సానుభూతి సహకారం లభించగలదని సంఘ కార్యదర్శి శ్రీ జె. బి. కృష్ణదాస్ ప్రకటిస్తున్నారు.

హోమియోపతి

హోమియోపతి వైద్యము పోస్టు ద్వారా నేర్పబడును పిమ్మట ఉన్నతమైన M.D.H. Diploma యివ్వబడును. మంచి ఆదాయము కలదు. ఉచిత ప్రాస్పెక్టస్‌కై వెంటనే దరఖాస్తు వేయండి. Premier HomeopathicMedicalCollege 184, Sector 19-A, Chandigarh భారతదేశంలో మిక్కిలి పెద్ద కళాశాల.

వార్తేరు—బొంబాయి సరాసరి స్పెషలు రైలు

సంఘాల సంఘం తీర్మానం

ఆదోని, ఏప్రిల్ 19 : కర్నూలు జోన్ పరిధిలో [illegible] ప్రయాణికుల [illegible] కోరిన విధంగా వార్తేరు బొంబాయి రెగులర్ సరాసరి స్పెషల్ రైలు [illegible] ఆదోని [illegible] కోడిపల్లి [illegible] వార్తేరు [illegible] బొంబాయి [illegible] రైలు [illegible] ప్రయాణికుల సంఘం తీర్మానించింది. [illegible] ఆదోని [illegible] రైలు [illegible] ఉత్తరాన్ధ్రులని కార్యదర్శి శ్రీ మా. ఎస్. కృష్ణాజి అన్నారు.

వార్తేరు నుండి బొంబాయికి సరాసరి రైలు లేదని సదుపాయం రాత్రిలందు ప్యాసింజరు రైలుబండ్లలో జీవాల పిల్లలు ఉండాలని కోరుతూ సమావేశం వారు తీర్మానించారు.

ఒంగోలుజిల్లాలో పాక్ ప్రభుత్వం జరుపుతున్న అమానుష చర్యలను గర్హిస్తూ తీర్మానం చేశారు. శ్రీయుతులు కె. రామచంద్రరావు, సిహెచ్ వీరభద్రరావు, సిహెచ్. హనుమంతరావు, జ్యోతుల అప్పారావు, మద్దాల వెంకటరమణ, సి. రామన్నపంతులు, మద్దాలి పిచ్చయ్య, రమణశ్రీ ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు. (స్వ. వి.)

చిన్న చిన్న ఉద్యోగుల సాధకబాధకాలు

కొత్తపేట కాంగ్రెసు సభలో ముఖ్యమంత్రి హామీ

విజయవాడ, ఏప్రిల్ 19 : విజయవాడలో గల చిన్న ఉద్యోగులు చెల్లించే వృత్తిపన్ను రద్దు చేశామని, ఇంకా ఇతర సాధక బాధకాలు కూడా తీర్చటానికి తీవ్ర కృషి చేయగలమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శుక్రవారం శాసనసభ్యులు శ్రీ పరుచూరి పిల్లచిట్టి ఏర్పాటు చేసిన కొత్తపేట కాంగ్రెసు కేంద్ర కార్యాలయం వద్ద జరిగిన సభలో హామీ ఇచ్చారు.

ఈ సభకు విజయవాడ సిటీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగములో యిటీవల పార్లమెంటుకు జరిగిన ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ కె. ఎల్. రావును పెద్ద మెజారిటీతో గెలిపించిన కాంగ్రెసు కార్యకర్తలను, ముఖ్యంగా మహిళా కార్యకర్తలను అభినందించారు. శ్రీ పిల్లా శ్రీరాములు వందనసమర్పణ చేశారు.

పరంగల్లులో చిన్న తరహా పరిశ్రమ

సవయుగ ఫైనాన్స్ కార్పొరేషన్ సంకల్పం

వరంగల్ ఏప్రిల్ 19 : తెలంగాణా సమస్య అని అంటే తీసి ముఖ్యమంత్రి ఆలోచిస్తే చేయ [illegible] ప్రజలు [illegible] ఆదరిస్తే [illegible] వరంగల్ లోపల స్థానం నుండి [illegible] ప్రజాప్రతినిధి సభ్యులు శ్రీ ఎమ్. ఓ. గుల అన్నారు.

వరంగల్ సవయుగ ఫైనాన్స్ కార్పొరేషన్‌వారు తమ అంబుడ వార్షికోత్సవ సందర్భాన శ్రీ గిరికి సన్మానం చేశారు. ఆకారపువారి తోటలో జరిగిన ఈ సభకు వరంగల్ చురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ పి. ఉమారెడ్డి అధ్యక్షత వహించారు.

సన్మాన పత్రం సమర్పించటానికి ముందు స్వాగతోపన్యాసం చేస్తూ చిన్న తరహా పరిశ్రమ ఒకటి నెలకొల్పి ఉద్యోగ కల్పనకు పూనుకొనే ఉద్దేశ్యం తమ కార్పొరేషన్‌కు ఉన్నదని కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ గుండా రంగమూర్తి అన్నారు.

కార్పొరేషన్ కోశాధ్యక్షుడు శ్రీ పేర్కెల్లి ధనంజయ మాట్లాడుతూ పరిశ్రమ నెలకొల్పటానికై ప్రభుత్వం నుండి రుణం విధుల సహాయం తమకు ఇస్తుంటే అవసరం లేదనీ, కేవలం అనుమతుల సూచనలు, సహాయ ప్రోత్సాహాలు ఇస్తే చాలునన్నారు. శ్రీ గిరి తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర వివాదం మీద ఎన్నికయినారు కనుక ఆ కృషిలో అయన పీఠంకుని ప్రతి చర్యకు తమ కార్పొరేషన్ నుండ్రుగు ఉండగలదన్నారు.

దేశం అంతటా ప్రధాని శ్రీమతి గాంధి పార్టీ గొప్ప విజయం సాధించినప్పటికీ తెలంగాణా ప్రాంతంలో ప్రజాసమితి అభ్యర్థులు విజయాలు సాధించి [illegible] ప్రత్యేక రాష్ట్ర వాదాన్ని బలపరుస్తూ గెల్చిన్నదని, పార్టీ మెంబర్లలోని అధిక సంఖ్యాక సభ్యులు గుర్తించి వారని, ఈ విషయంలో ప్రధాని త్వరలోనే నిర్ణయం ప్రకటించగలరని శ్రీ గిరి తమ సమాధాన ప్రసంగంలో అన్నారు.

ప్రభుత్వం మద్దతు అవసరం లేకుండా పరిశ్రమ నిర్మించి, నిర్వహించి స్థాపించటం సాధ్యం కాదనీ, నిజ్జ కాంగ్రెసువా మిగిలిన అసంతుష్టులో అమలిస్తే ప్రభుత్వ సహకార ప్రోత్సాహాలు అవసరమున్నది సరవరాని శ్రీ గిరి చెప్పారు.

50 లేదా 60 వేల వ్యయంతో చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పగలనని, ఇలా వంటి పరిశ్రమలో ఉన్నాయనీ, ఆ పరిశ్రమలను చూడటానికి సభ్యులు కోరితే తాను వెంట వచ్చి చూడవచ్చునన్నారు.

సభాధ్యక్షులు శ్రీ ఉమారెడ్డి మాట్లాడుతూ వరంగల్ నిరుద్యోగాన్ని దూరం చేయటానికి ఎన్నో పరిశ్రమలు నెలకొల్పవలసి ఉన్నదని వివాదం లేదనీ, అయితే ఈ రంగంలోకి ప్రవేశించటానికి వ్యక్తులూ, సంస్థలు ముందుకు రావటం లేదనీ, సవయుగ కార్పొరేషన్ వంటి సంస్థలు ఈ విషయంలో ఉత్సాహం చూపటం సంతోషించదగిన అంశమన్నారు

అన్ని విధాల వుపయోగపడే ఆల్‌పర్పస్ పంకా

క్రొత్తరకం



ఏ దశాబ్దానికి పైగా మార్కెట్‌లో పేరు పొందిన పంకా అప్పుడు నిరపాయకరంగా వుండేందుకై ఆధునిక పద్ధతిలో క్రొత్తరకం మెరుగుతో మరల్చబడి లభిస్తోంది.

ముఖ్య లక్షణాలు—
- నిరాటంకంగా పనిచేయుటకై బాల్ బేరింగ్ మోటార్ సేవకుడి అమర్చ బడింది.
- సమతుల తిరుగుటకు కూడ కొంగొత్త పెంపాలు పంకపు నిశ్శబ్దంగా పనిచేస్తుంది.
- మన్నికగా అలంకరించి రూపొందినది.
- ఎప్పుడు కాలం ఉపయోగపడు శీఘ్రమైన శాశ్వత మరియు. పర్మనెంట్ మోడ్ మరియు.
- దీన్ని ఎలక్ట్రిక్ పేడెస్టల్ పంకాకు, సీలింగ్ పంకాకు, గోడకు బ్రాకెట్ పంకా మరియిన, బ్రాకెట్ పంకాకు కూడ ఎలక్ట్రిక్‌లా బాగుపడుతుంది.

గ్యారంటీ 2 సంవత్సరాలు.

ఓరియంట్ పంకా

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. కలకత్తా—54

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్: తెలంగాణా ప్రాంతమునకు: హిందూస్థాన్ సీల్స్ లి. 4—3—339, సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫోన్: 43458 మరియు లోగడ ఆంధ్రప్రాంతమునకు: హిందూస్థాన్ సీల్స్ లి. రాంగోపాల్ వీధి, విజయవాడ. ఫోన్: 5691.

భూముల విలువలో 75 శాతం ఋణం, 25 శాతం సబ్సిడీ

సన్నకారు రైతులకు సౌకర్యం: శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ వివరణ

శ్రీకాకుళం, ఏప్రిల్ 19: రిగింగ ఏర్పాటు కార్యక్రమం జయప్రదం కావడానికి గ్రామ ముందుగా సారవంతమైన ప్రదేశాలలో రిగ్‌లను ఏర్పాటు చేయాలని ఇటీవల వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధికారుల సమావేశంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, సన్నకారు రైతుల లభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ యుగంధర్ పిలుపు ఇచ్చారు.

సన్నకారు రైతులకు భూముల అభివృద్ధికి గాను భూమి విలువలో 75 శాతం మేరకు ఋణాన్ని, 25 శాతం మేరకు సబ్సిడీని ఇవ్వనున్నట్లు అయన వివరం చేశారు.

స్వల్పకాల వ్యవధి ఋణాలను ప్రస్తావించి సన్నకారు రైతులందరినీ సహకార సంఘాలలో సభ్యులుగా చేర్చించవలసినదిగా బ్యాంకు అధికారులను కోరారు. జాలర్లకు, చేనేత వారికి సహాయకారిగా ఉండే పథకాలను రూపొందించవలసినదిగా అధికారులను అయన కోరారు.

జిల్లా అధికారులు, బి. డి. ఓ. లు భూమి తనఖా బ్యాంకు , సహకార బ్యాంకుల గిరిజన సంక్షేమ ప్రతినిధులు యీ సమావేశానికి హాజరయ్యారు.

జవహర్ పాయి, నారగూడ గిరిజన కాలనీలలోను బూదంద ప్రాంతంలోను భూమిని లాయికోవటానికి తెస్తున్న కార్యక్రమాలను కలెక్టర్ శ్రీ యుగంధర్, గిరిజన సంక్షేమ జనరల్ మేనేజర్ శ్రీ వి. చంద్రమౌళి చూశారు. (స్వ. వి.)

ఒకటే సబ్బు-లాభాలు మూడు
నికో క్రిమినాశక సబ్బు
చర్మ సంరక్షణలలో
సబ్బు లన్నిటిలో
సాటి లేని మేటి

1 నికో చర్మక్రిములను సంహరిస్తుంది
2 నికో చెడు వాసనలను అరికట్టుతుంది
3 నికో చర్మమును శుభ్రపరచి సంరక్షిస్తుంది

చర్మమును ఆరోగ్యవంతంగా ఉంచుకొనుటకు, నికో సబ్బుతో ప్రతి రోజూ స్నానం చెయ్యండి. దాని యాంటి సెప్టిక్ గుణం గల మరుగు చర్మ క్రిములను సంహరిస్తుంది. నికో యొక్క ఔషధ గుణాలు చర్మంనుండి చెమట వాసనలను హరిస్తాయి. మీ చర్మ ఆరోగ్యం దినదినాభివృద్ధి చెందుతుంది.

నికోలో ఉన్న శక్తివంతమైన క్రిమినాశక పదార్థం చర్మ వ్యాధులను నిరోధించి, మీ చర్మమును జేజో వంతంగా, చైతన్యవంతంగా నిత్యనూతనంగా ఉంచుతుంది. చెమట పొక్కులు, మొటిమల నరికట్టి నికో మీ చర్మమును రక్షిస్తుంది. నికోతో ప్రతిరోజూ తల రుద్దుకుంటే, చుండు రాకుండా కాపాడుతుంది.

మీ చర్మపు ఆరోగ్యమును, లావణ్యమును రక్షించుకొనుటకు, మూడు విధముల లాభదాయకమైన నికో వాడటం నేడే ప్రారంభించండి.

TRIPLE ACTION
NEKO
The Original Germicidal Soap
PARKE-DAVIS

JAISONS 22 T.

మీ ట్రక్కు టైర్లు వైర్‌స్టోన్ వారి
దృఢమైన
టైరుకు సాటి వస్తాయా?

బాగా తిరగటానికి కావలసిన ముఖ్యమైన అవసరాలను అన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ఈ టైరు నిర్మించబడింది. పెద్ద పెద్ద బరువులను ఎంత దూరమైనా సరే, అవలీలగా మోసుకు పోగలదు. మండు వేసంగి వేడికి తట్టుకోగలదు. వానలో, ఊడుగు రోడ్డు మీద సురక్షితంగా తిరగగలదు. ఎక్కువ పొద్దు రీట్రెడింగు చెయ్యటానికి మిక్కిలి అనుకూలమైన టైరు. ఈ దృఢత్వ మంతా మీకు వైర్‌స్టోన్ టైరులోనే లభిస్తుంది. మూడింతల బలిష్ఠమైన దాని ప్రత్యేక నిర్మాణమే ఇందుకు కారణం. ట్రెడ్ ప్రత్యేక పద్ధతిలో టైరుకు బందింపబడి ఉంటుంది. వక్కలు బలిష్ఠం చేయబడి ఉంటాయి. పురి దారాలు విడి విడిగా ప్రత్యేకంగా బందింపబడి ఉంటాయి. మీ టైరు మీ పొమ్ముకు తగినంత ఎక్కువ కిలోమీటర్లు తిరగాలన్నా, ఎక్కువ పొద్దు రీట్రెడింగుకు అనుకూలంగా ఉండాలన్నా, మీకు అన్ని విధాలా తగినది వైర్‌స్టోన్ వారి 'దృఢమైన టైరు' ఒక్కటే

వైర్‌స్టోన్

దేశమంతటా అమ్మకంలో ఉంది—మీకు దగ్గరలో నున్న వైర్‌స్టోన్ డీలరును నేడే చూడండి.

భారత దేశమున 40 ఏళ్ళుగ టైరు తయారీ

చిన్న పొదుపు మొత్తాల మీద ఎక్కువ వడ్డీ రేటు పొందండి
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెంచిన వడ్డీ రేట్లు ఈ క్రింద కనుబరచిన విధంగా ఇప్పుడు అమల్లో ఉన్నాయి.

ఇప్పుడు ఆదే చేయకుండ ఉండజాలరు !

	పాత రేటు	పెంచినరేటు
పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు		
1) ఒక వ్యక్తి ఎకౌంటు, కొందరు కలిసిన ఎకౌంటు ప్రావిడెంట్ నందు.	3½%	4%
2) సంవత్సరం పొదుపుకు రూ. 100 కనీసం మొత్తము	4%	4½%
3) రెండేండ్ల బ్లాక్‌లు డిపాజిట్లు	4½%	4½%
పోస్టాఫీసు ప్రైమ్ డిపాజిట్లు	5½% మంచి 6½% వరకు	6% మంచి 7½% వరకు
పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్	6½%	6½%
7 ఏండ్ల నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు (6 వ ఇష్యూ)	7½%	7½%

ఇంకా వివరాలను మీకు దగ్గరలోని పోస్టాఫీసు నుంచి తెలుసుకోండి. లేదా. రాష్ట్రంలో నేషనల్ సేవింగ్స్ ప్రాంతీయ డైరెక్టరుకు వ్రాయండి.

జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ

DAVP 70/700

గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ నం. చైత్ర బ. దశమి

1971 వ సం. ఏప్రిల్ 20 మంగళవారం

మేషరాశి : గుణి : రా. 1.47, ధనిష్ట రా. 1.50, వర్జ్యం: ఉ. 7.06 నుండి 8.36 వరకు.

1971 వ సం. ఏప్రిల్ 21, బుధవారం

మేష : పినాకి: రా. 11.02. శ్రవణ : రా. 11.51, వర్జ్యం : ఉ. 8.25 నుండి 9.53, వర్జ్యం: రా. 5.37 నుండి—

ఆంధ్రపత్రిక

బంగాళాఖాతం యోగదాయిని
ఏకవర యుద్ధసీయము తన మనంబునకగు దా
రిద్రంబును నిని గేడుకునికి
వికాయణము వరము ధర్మపదవుల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ నం. చైత్ర బ. దశమి
మంగళవారం

విద్యుచ్ఛక్తి సమస్యలు

కేంద్ర జల విద్యుత్‌శాఖ నియమించిన విద్యుచ్ఛక్తి పొదుపుసంఘం కొన్ని ముఖ్యమైన సిఫార్సులు చేసింది. దేశంలో విద్యుచ్ఛక్తి వనరులను అభివృద్ధిపరచవలసిన పద్ధతులు మొదలైనవన్నీ విషయాలు ఆలోచనలలో సిఫార్సులలో ప్రస్తావించబడినాయి. జల విద్యుదుత్పాదనను, ధర్మల్ విద్యుదుత్పాదనను, అణు విద్యుదుత్పాదనను సమన్వయం చేసి విద్యుదుత్పాదనా పంపిణీ కార్యక్రమాలను ఏ విధంగా నడిపిస్తే, బాగుంటుందో కూడా ఈ సంఘం సూచించివుంది.

విద్యుదుత్పాదనను కేంద్రీకరించాలని ఒక కేంద్రం సంస్థను నెలకొల్పాలని, ఈ విద్యుదుత్పాదన కార్యక్రమాలలోనూ, పంపిణీ వ్యవహారాలలోనూ, కేంద్రం ఎక్కువ పూనికను నిర్వహించాలని అన్న ఈ సూచనలను ముఖ్యంగా పరిశీలించవలసి ఉన్నాయి. దేశంలో రాష్ట్రాల తలపెట్టి నిర్వహించలేని పనిని, కేంద్రం ముందుకు వచ్చి ఏమి చేస్తుందో అర్థం కావడం కష్టం. విద్యుదుత్పాదన విషయంలో రాష్ట్రాలకు కేంద్రం సహాయం చెయ్యడం అంటూ రాష్ట్రాలలోని మిగులు విద్యుదుత్పత్తులను పరస్పరం ఇతర రాష్ట్రాలకు పంపిణీ అయ్యేట్లు చూడటం కేంద్ర రంగంలో నిర్మాణం అవుతున్న అణు విద్యుత్ కర్మాగారాలలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి ఆ కర్మాగారం ఉన్న రాష్ట్రంలో మాత్రమే గాక ఇతర రాష్ట్రాలలోకూడా పంపిణీ అయ్యేట్లు చేయడం మొదలైన సమస్యలు ఈ వ్యవహారంలో చాలా ఉన్నాయి. ఇటువంటి అన్ని వ్యవహారాలు సరిగా నడవాలంటే, కేంద్రం కూడా ముందుకు వచ్చి పనిచేయవలసి ఉంటుంది. అయితే ఇచ్చట ఈ రకం పనులు రాష్ట్రాలు రాష్ట్రాల మధ్య లేక రాష్ట్రాలు కేంద్రము మధ్య కీచులాట వ్యవహారంగా సరిదారి తప్పకుండా కూడా తగు జాగ్రత్తలు అవసరం అన్న విషయం వేరే చెప్పవలసిన పని లేదు.

ఇప్పుడు విద్యుదుత్పాదన విషయంలో రాష్ట్రం ప్రతిపాదికను పని జరిగిలే ఆ స్థాయి చిన్నదని, జరిగే పనిలంతా మొదట్లో స్థాయిలో జరగాలి అన్నది సమస్యవాడు; విద్యుచ్ఛక్తి సరఫరా తక్కువగాఉన్నరాష్ట్రాలలో ఆ విద్యుదుత్పత్తి నేమి దాని సరఫరానేమి ఏ విధంగా ఎక్కువ చేస్తాయి అన్నది ముఖ్యమైన సమస్య. రాష్ట్రాల మధ్య విద్యుదుత్పాదన సరఫరా పనులలో ఉన్న తారతమ్యాలు విధిగా అభివృద్ధి వ్యవహారాలలో కూడా ప్రతిఫలిస్తాయి. రాబట్టి ఇచ్చట దీర్ఘకాలికమైన యోజనలతోపాటు సాధ్యమైనంత త్వరలో పనులతోపాటు విద్యుచ్ఛక్తి కొరతగా ఉన్న రాష్ట్రాలు త్వరితగతిని విద్యుత్పాదనను పెంపొందించడం ఎట్లాగో కూడా ఆలోచించవలసి ఉంటుంది.

ఇప్పుడు ఈ సంఘం వారు జల విద్యుత్ ఉత్పత్తిని గురించి కొన్ని ముఖ్యమైన సూచనలు చెప్పారు. ఆ జలవిద్యుత్ ఉత్పత్తి పథకాలు కన్నా చౌకగా సాగుతాయి, ఈ జల విద్యుత్ రోజు ఇంకా సాధ్యం కూడా ఉండదని వారు నిశ్చయం చేశారు. జలవిద్యుత్ ఉత్పత్తికి పుష్కల సౌకర్యాలేని ప్రాంతాల సంగతి అట్లా ఉంచినా ఆ జల విద్యుత్ ఉత్పత్తికి పుష్కల సౌకర్యం ఉన్నచోట కూడా ఆ ఉత్పత్తిని అధికతరం చేయడానికి కృషి ఇంకా సరిగా ప్రారంభంకాలేదంటే ఏమనాలి? ఇచట రాష్ట్రాల పాలు మాలిక కొంత ఉండవచ్చు, కాని దేశంలో ప్రణాళికా పద్ధతిసమయములు జరుగుతున్నప్పుడు ఈ అన్ని విషయాలను ఒక్క రాష్ట్రాలే గాక కేంద్రం కూడా ఆలోచించవలసి ఉన్నప్పుడు ఈ రకం స్థితిని అన్య వస్తువని అనాలేగాని ప్రాలుమూలిక అని సర్దుబాటు చేసుకుని లాభం లేదు.

ఆంధ్రప్రదేశ్‌లో జల విద్యుదుత్పత్తికి ఉన్న పుష్కల ఆధారాలను గురించి వేరుగా చెప్పవలసిన పనిలేదు. ఇచట రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు తుదన్నదని కూడా అనలేము. విద్యుత్ ఉత్పత్తి పథకాలు పుష్కలంగానే ఉన్నాయి. అయితే పనులు మాత్రం జరగవలసినంత తొందరగా జరగడం లేదు. విద్యుత్ ఉత్పత్తిలో పొదుపు మొదలైన విషయాలను గురించి ఆలోచించే టప్పుడు ఇటువంటి లోటుపాట్లను గురించి కూడా ఆలోచించవలసిన అగత్యం కన్పిస్తున్నది. ఒక ప్రాజెక్టు మొదలుపెడితే, అది ఏండు, పూండ్లుగా అట్లు కొనసాగి, కొనసాగి ఎప్పటికో నిర్మాణం పూర్తి అయ్యేపద్ధతిలో ఉన్న అవాంఛనీయ స్థితిని తొలగించటం, కొనే మార్గాలను ఆలోచించినప్పుడు దీర్ఘకాలంమీదనే కాదు, అల్పకాలం మీద గూడా ఎంతో కలిసివచ్చి, తీర్థము ప్రసాదము రెండూ కూడా కలిసిరాగల స్థితి ఒకటి దేశంలో కన్పడుతుంది. అందుకు అనువైన వాతావరణాన్ని మనస్థితిని సాధించగలిగినవాడు, ఇప్పుడు ఈ సంఘం చేసినటువంటి సూచనలు పెద్ద ప్రయత్నంతో నిమిత్తం లేకుండానే అమలు జరిగిపోతాయి లేదో దాగితాల మీద నిలిచిపోతాయి.

యు.పి. లో ఎస్.ఎస్.పి. నాయకుడు జైస్వాల్ కొత్త కాంగ్రెస్‌లో చేరిక

అహమ్మదాబాద్, ఏప్రిల్ 19 : ఉత్తర ప్రదేశ్ సంయుక్త సోషలిస్ట్ పార్టీ మాజీ అధ్యక్షుడు సాల్కిగాం జైస్వాల్ మరి అనుయాయులు 7500 మందితో కలసి కొత్త కాంగ్రెసులో చేరారు. అహమ్మదాబాద్‌లో జరుగుతున్న జిల్లా రాజకీయ మహాసభలో అలహాబాద్ జిల్లా కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు యీ విషయాన్ని నిన్న ప్రకటించారు.

రాజకీయ వ్యాఖ్యానం

బాంగ్లాదేశ్ పరిస్థితులు

పాకిస్థాన్ రాజకీయాలలో చైనా ప్రవేశించింది. ఒకటో యుద్ధాలకు చైనా పద్ధతులు యిప్పటికిప్పటికీ బాంగ్లాదేశ్ ఏర్పడుతుంది. అయితే పశ్చిమపాకిస్తానీ సైన్యాన్ని అరికట్టగలగా పద్ధతులు చేయటం వల్ల చైనా ఒక కొత్త ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తుంది.

తూర్పుబెంగాల్‌లో యుద్ధం దీర్ఘంగా కొనసాగుతున్న కొద్దీ, పశ్చిమ పాకిస్తాన్ తన మీద, తన దయ మీద ఆధారపడవలసినట్లే పోతుంది. ఇదీ యిక్కడ చైనా ఆలోచన.

తూర్పుబెంగాల్‌ను గురించి మాటిగా చైనా ఏమీ చెప్పమాట అవలేదనే అనుకుందాము. అయితే తూర్పుబెంగాల్‌లో ప్రజల పోరాటానికి మద్దతు యివ్వకపోవటం అట్లా వుంచి అవ్వట యూహ్యాఖాన్ సైన్యం చేస్తున్న పనులకు మద్దతు యిస్తూ ఆ జనరల్ యూహ్యాఖాన్‌కు సానుభూతి సందేశాలు పంపిస్తూ వుంది. తూర్పుబెంగాల్ ప్రజలు, యీ విషయాన్ని ఎట్లా మరచిపోగలరు. చైనా యొక్క వైఖరిని గురించి వ్యాఖ్యానిస్తూ నిపుణులు ఆలోచనలు, రెండు పాకిస్తాన్‌ల విషయంలోను తటస్థంగా వున్నదని అనటం చూస్తే, ఒకటిస్కోపును తలక్రిందులుగా పెట్టి చూస్తున్నారా అని పిస్తుంది.

చైనా ఏమి చేసినప్పటికీన్నీ అందులో ఏదో విశేషం వున్నదని పాత్రత్యులైన చైనా వేత్తలు కథలు అల్లుతూ వుంటారు. తకథల మీదనే చైనా బ్రతుకుతోంది. చైనా ప్రకటనలు, వ్యాఖ్యానాలు చూచినట్లయితే, అదేదో ఒక్కటే లక్ష్యంతో పని చేస్తున్నట్లు కనిపిస్తుంది. పాకిస్తాన్ పీకిపోతే భారతదేశం బలపడవచ్చు. ఆదేశం అట్లా బలపడకుండా చూడాలన్నదే చైనా లక్ష్యం అనవచ్చు. అంతేగాక ఒక కమ్యూనిస్టు దేశం, రాజకీయాల కోసం, సిద్ధాంతాలను ఎటా గొడ్డళ్లు పెట్టి పగలగొట్టమంటే చైనా కొరకి యింకోసారి నిరూపించింది. ఇప్పుడు చైనా జార్జూవా సిద్ధాంతాల యొక్క జాతీయ ప్రయోజనాన్ని తప్ప యింకో విషయాన్ని చైనా చూడటం లేదు.

తూర్పుబెంగాల్ విషయంలో చైనా యొక్క యీ వైఖరి వల్ల భారతదేశము, చైనాల మధ్య ఉద్రేకాలు అణ్వస్త్రపన్నాలు అలుగుగంటే పోయాయి. మాటే మంచి మాటం భారతదేశానికి సంబంధించినంత వరకు గడ్డకట్టుకుపోయింది. ఇప్పుడు అది అనేకరకాల దిక్కుకు నిరసబడుతోంది. తూర్పుబెంగాల్ విషయంలో తాను అనుసరిస్తున్న వైఖరి వల్ల భారతదేశము, రష్యాలు వ్యతిరేకంగా, పశ్చిమపాకిస్తాన్‌కు మద్దతు యివ్వటం ద్వారా అదేదో ట్రంపు కొడుతుందన్నది చైనా భావించకుంటూ ఉండవచ్చు. అయితే యిప్పట ఆ ట్రంపు పని చేస్తుందని చెప్పటం కష్టం. మార్చి 25 వ తారీకున పశ్చిమపాకిస్తానీలు, తమ సైన్యాలను తూర్పుబెంగాల్ మీద ఉసికొల్పినప్పుడే పాకిస్తాన్ అన్నది అంతమైపోయింది.

* * *

తూర్పుబెంగాల్‌లో జరుగుతున్న దాని పట్ల ప్రపంచం యొక్క వైఖరిని చూచుకున్నప్పుడు ఆ ప్రజలు తాము యింకా కష్టాలను మోయవలసి వుంటుందని గ్రహించుకుని వుంటారు. ఆరబ్ రాజ్యాలు, పాకిస్తాన్ సైన్యం యొక్క చర్యలను బలపరుస్తున్నాయి. ఇప్పట పరోక్షప్రతిపాదికతో ఏర్పడిన రాజ్యాన్ని ఏదో బలపరుస్తున్నట్టు యీ రాజ్యాలు భావిస్తున్నట్లు కనిపిస్తుంది. అప్పట పరిస్థితులన్నవి అదే మాదిరి పెంచిన వారైనప్పటికీన్నీ, వారు గడులలోకి తీసుకుంటున్నట్టు లేదు. దీనిని బట్టి కాలక్రమంలో భారతదేశం యొక్క పశ్చిమాసియా విధానం మారవచ్చునన్న అభిప్రాయం కలుగుతుంది. పశ్చిమాసియాలోని రాజ్యాలు తమ తమ విధానాలను పరోక్షప్రతిపాదికగానే నిర్ణయించుకుంటున్నాయని లేకపోయింది. ఈ వ్యవహారంలో ఆరబ్ రిపబ్లిక్ యొక్క వైఖరి న్యూఢిల్లీకి చాలా నిరుత్సాహాన్ని కలిగించింది.

పశ్చిమ బెంగాల్ రాజ్యాలలో దొరణి గూడా, నిరుత్సాహపరచనంగానే వుంది. అయస్కాంత పద్ధతులు, అది అదేశాలకు చాలా దగ్గర దేశమైన వుండవచ్చు. అయితే పంజాబీలను, జపోస్లావేకియాలను జరిగిన దానికి భారత ప్రభుత్వం తీవ్రంగా మాట్లాడడలేదని నమ్మించిన యీ పాశ్చాత్య రాజ్యాలవారు యింకో ఇండంలో జనం, హత్య గావించబడుతూ వుంటే ఎంతో నెమ్మది తనంతో చూస్తూ సంతృప్తిపడుతున్నారు. తూర్పుబెంగాల్ ప్రజలకు, భారత ప్రజలకు గూడా పాశ్చాత్య రాజ్యాల యీ దొరణి ఎంతో విపరీతమైన కనిపిస్తున్నది. తూర్పుపాకిస్తాన్‌లో జరుగుతున్న దానిని బట్టి, చూస్తే, ఒకటి ప్రాంతంలో జరిగింది పెద్ద విషయంగా గూడా కనిపించలేదు. లక్షలు పోతలే లేదు.

తూర్పుబెంగాల్ సంఘటనల పట్ల అగ్రతర రాజ్యాల వైఖరి కొంత ఉత్సాహజనకంగా వుంది. పశ్చిమపాకిస్తాన్ సైన్యం యొక్క చర్యలను రష్యా తీవ్రంగా ఖండించింది.

తూర్పుబెంగాల్‌లో హత్యల విషయాలతో అమెరికా గూడా తన అసహ్యాన్ని బహిరంగంగా వ్యక్తం చేస్తూ వస్తున్నది. అయితే పాకిస్తాన్

శ్రీ ఎస్. నిహాల్ సింగ్

సైన్యానికి కక్షిణం చేయటం విషయంలో యీ అగ్రతర రాజ్యాల కృషి కొంత మందకొడిగా ఉన్నట్లు కనిపిస్తుంది. పశ్చిమపాకిస్తాన్‌ను గోడ దాకా నెట్టటానికి వారు సంకోచిస్తున్నారని తోస్తుంది. ఇక యిప్పుడు చైనా వైఖరి వల్ల అమెరికా ఏమి, రష్యా ఏమి కొంత జాగ్రత్తగా వ్యవహరించవలసిన స్థితి గూడా ఏర్పడిపోయింది.

జరిగిన వారంలో భారతదేశం గొప్ప అనుభూతిని పొంద కలిగింది. పశ్చిమ పాకిస్తాన్ సైన్యాన్ని ప్రతిఘటించటంలో తూర్పుబెంగాల్ ప్రజల యొక్క వీరోచిత పోరాటాన్ని ఎవరూ తక్కువ చేయటం లేదు. అయితే మొదట్ల వరుస పోరాటం ఫలితాలను గురించి ఢిల్లీలో ఎవరికీ ఎటువంటి భ్రాంతులూ లేవు. నుస్పష్టమైన పోరాట యంత్రాంగం ఉన్నట్లయితే సైన్యం పెద్ద పట్టణాల మీద తన ఆధిపత్యాన్ని బట్టర చేసుకోగలుగుతుంది. ఇప్పుడు యిది చాలా వరకు జరిగింది. తూర్పుబెంగాల్‌లో విషాగాధ త్వరితంగా ముగింపై వస్తుందని భారతదేశంలో కొందరు పెటు కున్న ఆశలు కొంత దెబ్బతిన్నాయి.

* * *

ఇన్ని వారాల మీద తూర్పుబెంగాల్ పోరాటం విషయంలో భారతదేశం యొక్క విధానం నుమ్మటి రూపం దాలుస్తూ వచ్చింది. తూర్పుబెంగాల్ పట్ల దేశంలోవున్న సానుభూతి మొదలైనవన్నీ ప్రభుత్వంలో గూడా కొంతవరకు ప్రతిఫలించాయి. అయితే ప్రభుత్వం చర్యలు, జాగ్రత్తతో కూడినవిగా సాగుతూ వచ్చాయి.

తూర్పుబెంగాల్ యుద్ధంలోనికి పీల్చబడటం భారతదేశంవాంఛించటంలేదు. తూర్పుబెంగాల్ యొక్క అసలుసమస్యనుఅర్థంచేసేవారు భారతదేశంలో లేదు. తూర్పుబెంగాల్‌లో పోరాటం, ప్రజల మధ్య, పశ్చిమపాకిస్తానీ సైన్యం మధ్య కొనసాగుతోంది. తూర్పు పాకిస్తాన్‌లో సాగుతున్న ఖండితమైన చర్యలను, భారత పాకిస్తాన్ సంఘర్షణ గా పరిణమింప చేయు టం భారతదేశం వాంఛ చేయటంలేదు.

అందువలనే తూర్పుబెంగాల్ మీద వున్న దానిని బట్టి, చూస్తే, ఒకటి ప్రాంతంలో జరిగింది పెద్ద విషయంగా గూడా కనిపించలేదు. లక్షలు పోతలే లేదు.

తూర్పుబెంగాల్ సంఘటనల పట్ల అగ్రతర రాజ్యాల వైఖరి కొంత ఉత్సాహజనకంగా వుంది. పశ్చిమపాకిస్తాన్ సైన్యం యొక్క చర్యలను రష్యా తీవ్రంగా ఖండించింది.

తూర్పుబెంగాల్‌లో హత్యల విషయాలతో అమెరికా గూడా తన అసహ్యాన్ని బహిరంగంగా వ్యక్తం చేస్తూ వస్తున్నది. అయితే పాకిస్తాన్

కుస్తియా రంగంలో భీషణ సమరం

పాక్ వైమానిక దళం సిబ్బంది చైనా పర్యటన

పెకింగ్‌లో చైనా వైమానికదళం అధికారి విందు

పెకింగ్, ఏప్రిల్ 19: చైనాలో స్నేహపూర్వకమైన ఎర్పాటుకు వచ్చిన పాకిస్తాన్ వైమానిక దళం కేడెట్‌ల బృందం గౌరవార్థం నిన్న చైనా వైమానిక దళం డిప్యూటీ కమాండర్ క్యాంగ్—జెన్—సుంగ్ పెకింగ్‌లో విందు చేశారు.

ఈ విషయం సంబంధిత వార్తా సంస్థ తెలియజేసింది.

పాకిస్తాన్ వైమానిక దళం సిబ్బంది కళాశాల ఎన్‌స్ట్రక్టర్‌లు, కేడెట్‌లతోకూడిన యీ బృందానికి సిబ్బంది కళాశాల కమాండర్ ఎయిర్‌కమడోర్‌కమాల్ అహమ్మద్ నాయకత్వం వహించారు.

చైనా, పాక్ ఉభయ దేశాల వదాతి దళాలకు, వైమానిక దళాలకు పరస్పరం మైత్రి సంబంధాలు పెంపొందాలని కోరుతూ క్యాంగ్—జెన్—సుంగ్, కమాల్‌అహమ్మద్‌లు టోస్టులు ప్రతిపాదించారు.

లండన్‌లో తూర్పు బెంగాలీల ప్రదర్శన

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలని కోరుతూ

లండన్, ఏప్రిల్ 19: బ్రిటన్‌లోని వివిధ ప్రాంతాలలో వున్న తూర్పు బెంగాలీలు నిన్న లండన్ ట్రెఫాల్గర్ కూడలిలో నాలుగు గంటలపాటు ప్రదర్శన జరిపి బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని బలపరుస్తూ నినాదాలు చేశారు.

ఆరువేలమందిగల ఈ ప్రదర్శనలో బంగ్లాదేశ్‌లో మూకుమ్మడి హత్యాకాండను నిరసిస్తూ నినాదాలు మిన్నుముట్టాయి.

పేరు బ్రిటిష్ ప్రధాన నివాసభవనానికి వెళ్లి బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలని కోరుతున్న విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వ దూతగా వచ్చిన శ్రీ ఆకారియా చౌధురి గతవారం ఇక్కడకు వచ్చి తమ ప్రభుత్వాన్ని గుర్తించవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చౌదంగా, రాజ్‌షాహి పట్టణాలు బంగ్లా యోధుల పునః స్వాధీనం

ఢాకా, ఏప్రిల్ 19: కుస్తియా జిల్లాలోని మెహర్‌పూర్ వద్ద పోటీ ఉదయం పాకిస్తాన్ దళాలకు, పాకిస్తాన్ దళాలకు మధ్య భీకరపోరాటం చెలరేగిందని సరిహద్దుల నుంచి వార్తలు వచ్చాయి.

విమానాన దళాలు యిప్పుడు పునర్నిర్మాణం జరుపుతూ పటిష్టం చేయడం జరుగుతున్నది.

చౌదాంగా పట్టణం యిప్పటికీ బంగ్లాదేశ్ యోధుల అధీనంలోనే కలదని ఈ వార్తలు ధ్రువపరుస్తున్నాయి.

పాకిస్తాన్ విమానాలు నిన్న చౌదాంగాపై దాడిచేసి ప్రభుత్వ భవనాలపైనా, ఇండ్లపైనా బాంబులు వేశాయి. తూర్పుబెంగాల్ శాసన సభ్యుడు, శ్రీ మహమ్మద్ యూనుస్‌అలీ, విమోచన దళాల నైఋతి మండల సైన్యాధికారికి సహోదరులైన డాక్టర్ అసీముల్ హక్‌తో కలుసుకోడానికి వెళ్లారు.

కొద్దు భవనాలు కూడా కూలిపోయినవి.

పటోలీ పట్టణం సమీపంలో బంగ్లా సేనలు శత్రుసైనిక దళాలను నిలువరించాయి. పాకిస్తాన్ దళాలు రాజిషాహి నుంచి బయలుదేరినప్పుడు యీ పోరాటం జరిగింది.

రాజిషాహి నుంచి వేటి ఉదయం ఇక్కడ వేరువి విద్యార్థుల రాజిషాహి పట్టణం కూడా బంగ్లాసేన అధీనంలోనే కలదని చెప్పారు. జెస్సోర్—చౌదంగా రోడ్డులో గల అన్ని గ్రామాలు విమోచన దళాల అధీనంలోనే కలవని తాజావార్తలవల్ల తెలియు వచ్చింది.

కుస్తియాను తూర్పున గల తెగరాయ్ నదిని పాక్ దళాలు దాటుకుండా విమోచన దళాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నవని సమాచారం చేరింది.

పబ్నా రంగంలో ముస్లింలీగ్, జమైత్—ఉల్—ఇస్లామ్‌లు నమ్మిన పాకిస్తాన్ సైనిక దళాలతో చేతులుకలిపి అన్ని విధాల సహకారం చేస్తున్నవని పాక్ దళాలు యిప్పుడుకుస్తియా జిల్లాలో హర్షించినంతసేపు దాటి బెరామరా వైపుగా పురోగమిస్తున్నవని డాక్టర్ అసీముల్‌హక్ టెలిఫోన్ ద్వారా నేడు పి. టి. ఐ. విశేషకి తెలియ జేశారు.

కుస్తియా జిల్లాలోని మెహర్‌పూర్, చౌదంగాపట్ డివిజన్‌లలోని గ్రామాణ ప్రాంతాలన్ని విమోచన దళాల స్వాధీనం లోనే కలవని ఆయన పేర్కొన్నారు.

పశ్చిమాసియాలో తీవ్రపరిస్థితి

ఈజిప్టు విదేశాంగమంత్రి మహమ్మద్‌రియాద్ ప్రకటన

హవానా, ఏప్రిల్ 19: పశ్చిమాసియాలో పరిస్థితి అతి ప్రమాదకరంగా వున్నదని, ఇజ్రేల్ దురాక్రమణ, విస్తరణ నిధానాలే ఇందుకు కారణమని ఈజిప్టు విదేశాంగ మంత్రి మహమ్మద్‌రియాద్ సోవియట్ వార్తాసంస్థ టాస్ విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికోతో చర్చలు జరుపడానికి రియాద్ గత గురువారంనాడు హవానా వచ్చారు.

గ్రోమికోతో చర్చలు గురించి విలేకరులు అడుగగా లోగడ నుంచి జరుగుతున్న సంభాషణం కొనసాగింపే ఈ చర్చలని శ్రీ రియాద్ సమాధాన మిచ్చారు. ఇరు రెండు దేశాల మధ్య గల మన్నికతో మిత్రత్వం, సదవగాహనలను పురస్కరించుకునే ఈ చర్చలు మన్నికతోనే జరుగుతూనే వుంటాయని మహమ్మద్‌రియాద్ పేర్కొన్నారు.

ఇజ్రేల్ వైఖరి

అరబ్ త్రైరాజ్యసమస్యా అవతరణవల్ల ఏర్పడిన మారిన పరిస్థితిపై ఇజ్రేల్ మంత్రివర్గం విస్తృత చర్చించింది.

పశ్చిమాసియాలో శాంతి కోసం జరుగుతున్న కృషి యీమధ్య ఇప్పుడు తిరిగి ప్రమాదంలో పడిందని ఇజ్రేల్ ప్రభుత్వ వర్గాలవారు భావిస్తున్నారు.

విజయవాడ మునిసిపల్ సేవా కో ఆపరేటివ్ బ్యాంకు

నూతన డైరెక్టర్ల ఎన్నిక

విజయవాడ, ఏప్రిల్ 19: విజయవాడ మునిసిపల్ సేవా కోఆపరేటివ్ సొసైటి మహాత్మా గాంధిజి మునిసిపల్ హైస్కూలు ఆవరణలో జరిగిన శ్రీయుతులు మల్లిపాడ గోపాల కృష్ణమూర్తి, సేక్ చిమప్పాక్, వై. బాలజార్జ్, టి. సూర్యనారాయణ, కన్నాటి ముక్కంటి, ఎక్కిరిపవెంకయ్య, పి. పాపారావు, కె. వరసింహులు, యస్. అప్పారావు, చిన్నపాతరాజు, యం. లక్ష్మయ్య గార్లను నూతన సంవత్సరానికి డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు.

తరువాత డైరెక్టర్ల బోర్డు సమావేశమై యీ ఏప్రిల్‌నుండి ఒక సంవత్సరం పాటు పదవిలో వుండేందుకు శ్రీయుతులు మల్లిపాడ గోపాలకృష్ణమూర్తి (అధ్యక్షులు), పక్కా పిరవెంకయ్య (కార్యదర్శి), వై. బాలజార్జి (సహాయకార్యదర్శి) గా ఎన్నుకున్నారు. వి. సి. సి. బ్యాంకు ప్రతినిధిగా శ్రీ పిల్లా కొండలరావును ఎన్నుకున్నారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వం గుర్తింపు

విజయవాడసభ విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 19. బంగ్లాదేశ్ ప్రజల స్వాతంత్ర్య సాధనకు మద్దతు నివ్వాలని, ప్రభుత్వాన్ని కోరుతూ బంగ్లాదేశ్ ప్రతిత్వాన్ని గుర్తించవలసిందిగా భారత ప్రభుత్వానికి, రాజ్యాలను బహిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఇక్కడ తీర్మానం చేశారు.

శ్రీ గోర అధ్యక్షతన 15వ తేదీ సాయంత్రం ఇక్కడ సమావేశం చౌకులో జరిగిన బహిరంగ సభలో శ్రీ ఆకుల ప్రభాకరరావు తీర్మానం ప్రవేశపెడుతూ ఆమోదించబడింది.

బంగ్లా ప్రజలకు అన్ని విధాల సహాయం చేయు నిమిత్తం డబ్బు, మందులు, కిరోసిన్‌లు, ఉప్పు మొదలైనవి సేకరించి పంపిణీ చేయుటకు శ్రీయుతులు గోరా, వి. వెంకటసుబ్బారావు, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, బాయిన అప్పారావు, లక్ష్మణ, పిప్పళ్ల రామూరి సత్యనారాయణ, చెరుకుపల్లి పట్టాభి రామయ్య, మిన్నిపంటి వెంకటేశ్వరరావు, మల్లెల శ్రీరామమూర్తి, సుబ్రహ్మణ్యం, మోహన్ క్లినిక్, ప్రముఖ వి. కోటేశ్వరమ్మ, బి. వెంకటేశ్వరరావు, పద్మజలను వెంకట పట్టాభిరావు, అనుమోలు శేషగిరిరావు, టి. హరిరాజు, పల్లపాటి వెంకటరత్నం గార్ల తో ఒక కమిటి వేశారు.

ఈ బహిరంగ సభలో శ్రీ మహబూబ్ అలీ పరిచయ వ్యాక్యాలు పలికారు. బంగ్లా ప్రజలకు సానుభూతి ప్రకటిస్తూ పాకిస్తాన్ మిలిటరీని నిరసిస్తూ, అన్ని రాజ్యాలు కాని, జన్యరాజ్యసమితి గాని ఇంతవరకు తోక్కం కలుగచేసుకోకపోవటం పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ బంగ్లా దేశంలో అమానుషంగా దారుణ కాండకు లోనవుతున్న ముస్లింల పట్ల, ఒక్క ముస్లిం దేశమైనా ఇంతవరకు పల్లెత్తు మాట మాట్లాడక పోవటం పట్ల ఆశ్చర్యం ప్రకటిస్తూ శ్రీయుతులు తోపు వెంకటేశ్వరరావు, చలసాని వెంకటరత్నం, ఉప్పంపాటి రాయచంద్రరావు, వెల్లంకి, కృష్ణమోహనరావు మల్లెల శ్రీరామమూర్తి, ఫిరోజ్ అహమ్మద్, కాట్రగడ్డ గోపాలరావు, బి. వెంకటేశ్వరరావు, శ్రీమతి జె. మైత్రి, ఎస్. కృష్ణ, శ్రీమతి వెంకటేశ్వరమ్మ, మిన్నికంటి వెంకటేశ్వరరావు, ఈమనికి వేశ్వరరావు, రామస్వామి గుప్త, దోసపాటి రంగనాయకులు మొదలగువారు ప్రసంగించారు.

శ్రీ సంజీవయ్య సత్కార సభ

23 న గాంధిభవన్‌లో పి. సి. సి. చే ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19: అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య ఏప్రిల్ 23 వ ఇక్కడకు రానున్న సందర్భంలో వారిగౌరవార్థం ఆ రోజు సాయంకాలం 6 గంటలకు గాంధిభవన్‌లోని ప్రధాన హాలులో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఒక సత్కార సభ జరుపుటకు ఏర్పాటు చేసింది.

బేగంపేట విమానాశ్రయంలో ఆ రోజు ఉదయం 8 గంటలకు వారు చేరుకోవగానే ఘనస్వాగతం ఇవ్వవలసిందిగా కాంగ్రెసు కార్యకర్తలకు, ప్రజలకు పీసీసీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

వివిధ జిల్లాలలో రాజకీయ పాటశాలలు

ఆంధ్రప్రదేశ్ యువజనసమాఖ్య కార్యవర్గ నిర్ణయం

విజయవాడ ఏప్రిల్ 19 : 1971 మే నెలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో రాజకీయ పాటశాలలు నిర్వహించాలని, అందుకు యువజనులను సమీకరించి శాస్త్రీయ సామ్యవాదం కోసం కృషి చేయటానికి, రాజకీయ చైతన్యాన్ని స్థాయిని పెంపొందించాలని ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశంలో నిర్ణయించబడింది.

1971 వ సంవత్సర సభ్యత్వం మే నెల మొదటి వారంలోపే పూర్తిచేసి మే 16 తేదీకల్లా రాష్ట్ర, కేంద్ర సంఘాలకు సభ్యత్వ సర్టిఫికేట్లు, రసీదు బుకులు అందచేయాలని జిల్లా సంఘాలను కోరుతూ తీర్మానించారు

మార్కాపురం తాలూకాలో హరిజన సంక్షేమం

గృహనిర్మాణానికి ఆర్థికసహాయం

మార్కాపురం, ఏప్రిల్ 18: మార్కాపురం తాలూకాలోని పొత్తపల్లి గ్రామంలోని 11 మంది పేద గిరిజన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబమునకు రు. 600 చొప్పున రు. 5500 లను వెరజాపుల, వెంకటాద్రిపాలెం పుల్లలచెర్వు గ్రామాలలోని 11 కుటుంబాలకు వ్యవసాయము నిమిత్తం ఎద్దులకొనుగోలుకు కుటుంబము 1 కి రు. 400 వంతున యి. 4400 లను ఎనిమిది గ్రామాలలో 34 మంది కుటుంబములకు ఉపాధి కల్పనకు కుటుంబము 1 కి రు. 100 — ప్రకారం రు. 33700 లను ప్రత్యేకవిభాగం సంజీవ్ శ్రీంద యిచ్చారు. ఒంగోలు కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య, దోర్నాల యెర్రగొండపాలెం, త్రిపురాంతకం ఫిర్కాలలోని వివిధ గ్రామాలకు చెందు, ఎంగలి తిండాలు సందర్శించారు. యర్రగొండపాలెంలో సంచాయితి సమితి యోజనమావ్యమ ప బహిరంగ సభ నిర్వాహణ చేయబడింది. ఈ సభకు తాసిల్ సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య అధ్యక్షత వహించారు. మంచారు 500 మంది గిరిజనులు ఇరు సభలు హాజరయ్యారు. అధ్యక్షులు శ్రీ పూల సుబ్బయ్య ఉపన్యసించారు.

జిల్లా సంక్షేమ శాఖాధికారి శ్రీ కె.సోల్మన్ జిల్లాలోని వివిధ ప్రాంతములలో సంక్షేమ కార్యక్రమమును వివరించారు.

కలక్టరు శ్రీ చంద్రయ్య గారు ఉపన్యసిస్తూ ప్రజా సంక్షేమము కొరకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించుచున్నదన్నారు.

సంచాయితి సమితి అధ్యక్షులు శ్రీ వేగి నాటి కోటయ్య కలెక్టరు గారి కృషిని అభినందించారు.

ఒంగోలు మార్కాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ టి. ఆర్. జయప్రకాశ్, ఒంగోలు జిల్లా అదనపు సంక్షేమాధికారి శ్రీ పి. తమ్మన్న తహసీల్దారు శ్రీ కె. జగన్మోహనప్రసాద్ పాల్గొన్నారు. డాక్టర్ జి. లక్ష్మీనారాయణ తమ తాలూకా సమస్యలను గురించి కలెక్టరుతోను తమ మాయిమొర్రపెట్టి వినిపించుటకు కొరకు వారు సానుభూతిగా విని తగిన సహాయం చేయగలరని చెప్పారు.

నాగిరెడ్డి కేసు:

యాడగిరి సాక్ష్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19. శ్రీ తరిమెల నాగిరెడ్డి హత్యకేసు విచారణ సందర్భంగా ఈ రోజు ఇద్దరు సాక్షులు సాక్ష్యమిచ్చారు. వారిలో మొదటి సాక్షి శ్రీ వెంకటి యాడగిరి పేరు చెప్పి ప్రమాణం స్వీకరించారు. ప్రాసిక్యూషన్ తరఫున

బరోడా బ్యాంకు సేవింగ్స్ బ్యాంక్

బొంబాయి, ఏప్రిల్ 19: పొదుపు చేయడం మరింత ఆకర్షణీయంగా వుండేందుకు బరోడా బ్యాంకు సేవింగ్స్ బ్యాంకు నిబంధనలను యిటీవల మార్చివేసి యిక్కడ ప్రకటించారు అందులో కొన్ని అంశములు:

లోగడ మూడు నెలలు 25 పైసాలు మాత్రమే బ్యాంకునుండి డబ్బు తీసుకొనుటకు అనుమతించబడేది. ప్రస్తుతందీనిని సంవత్సరమునకు 120 సార్లకు మార్చారు.

అలాగే నిలువ లోగడ రు 1000 వరకు వున్న బ్యాంకులో 10 శాతం వంతే ఎక్కువ సార్లు అనుమతించేవారు. ఈ పరిమితిని ఇప్పుడు రు 10000 కు పెంచారు. రు 10000 ఒకేసారి తీసుకొనుటకు 7 రోజుల ముందు నోటీసు యివ్వాలి.

ఇప్పుడు ఒక లక్షకు మించిన బ్యాలన్స్ మీదకూడా వడ్డీచెల్లింపు జరుగుతుంది. లోగడ తదనంతరమిత ఒకలక్ష వరకు మాత్రమే వుండేది.

మైనర్లు అకౌంటు ప్రారంభించడానికి కనీస వయస్సు 14 నుంచి 10కి తగ్గించబడింది. ఇప్పటివరకు బాకీలతో రు 50000ల వరకు డబ్బును జమచేసుకొన వచ్చును. 14 సంవత్సరముల పై బడిన మైనర్లకు గరిష్ఠ మొత్తం విషయంలో ఎలాంటి ఆంక్షలులేవు.



తూర్పు బెంగాల్‌లో వేళ్లు పాదుకొంటున్న స్వాతంత్ర్యోద్యమం

—రష్యన్ పత్రిక కథనం

మాస్కో, ఏప్రిల్ 19. తూర్పుబెంగాల్‌లో స్వాతంత్ర్యోద్యమం గట్టిపడ్డ పరిస్థితి గమనించి ప్రముఖ రష్యన్ సంపాదకత్రయం జరుపిన పోస్ట్ ఫ్రెంచి పత్రికలో ప్రచురించబడిన వ్యాసాన్ని పునర్ముద్రిస్తూ రేడియో ఉటంకించింది.

ఢాకాలో అంతటి అమానుష చర్యలు జరిగిన అనంతరం బెంగాలీ ఎన్నికల పార్టీలు లోగిన పోవడమన్నది పిష్టపైన విషయమని, కాగా దమనకాండ చర్యలు మరింత విస్తృతమై, స్వాతంత్ర్యోద్యమం గట్టిపడ్డ పాదుకొనగలదని ఫ్రెంచి పత్రికలో ప్రచురింపబడిన వ్యాసంలోని భాగాన్ని రష్యన్ వారపత్రిక ఉటంకించింది.

ఫ్రెంచిపత్రికలో వ్యాసం రెండు వారాల క్రితం ప్రచురింపబడింది. అయితే ఇప్పుడు బంగ్లాదేశ్ రిపబ్లిక్ అవతరణ సందర్భంగా ఈ వ్యాసం పునర్ముద్రణ జరగడంవల్ల, ఇక్కడ దమనకాండ వార్తల వారు అధికమైన ఆసక్తి చూపుతున్నారు.

బంగ్లాదేశ్ రిపబ్లిక్ అవతరణ ప్రకటన సోవియట్ పత్రికలు ఇంకాగుర్తించలేదు. ఈ ఫ్రెంచి పత్రిక వ్యాసం పునర్ముద్రణ ప్రత్యక్షంగా సోవియట్ పత్రిక వ్యాఖ్యానించినట్టుకాదు కనుక, సోవియట్ అధికార విధానాన్ని ఇది ప్రతిబింబించదు.

అయితే తూర్పుబెంగాల్‌లో దీర్ఘకాలం వివాదాన్ని పోరాటం జరుగవచ్చునని సోవియట్ ప్రజలకు తెలిపేందుకు ఈ వ్యాసం ప్రచురింపబడినట్టు భావించబడుతున్నది.

తూర్పుబెంగాల్ పరిస్థితిలో పరిణామాల దృష్ట్యా సోవియట్‌యూనియన్ తమ విధానాన్ని పునఃసమీక్ష చేస్తున్నట్టు కనిపిస్తున్నది. పాకిస్తాన్ పాలకులకు పోస్ట్‌పోన్మెంట్ నిజస్తి, అనంతరం రష్యా తీసుకునే చొరవ వివాదోద్యమం, అంతర్జాతీయ అభిప్రాయంపై ఆధారపడి వుంటుంది.

బంగ్లాదేశ్‌ను గుర్తించబోము : ఇండోనీసియా ప్రకటన

జకార్తా, ఏప్రిల్ 19: పరలోక దేశంలో విలీకను ఇండోనీసియా వాంఛించదని అందువల్ల బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని ఇండోనీసియా గుర్తించబోదని విదేశాంగమంత్రి ఆదం మాలిక్ నిన్న ప్రకటించారు.

పాకిస్తాన్‌లో సంక్షోభం అంతరంగికమైన వ్యవహారంగా ఇండోనీసియా భావిస్తున్నదని, బయటవారు జోక్యం చేసుకునే హక్కు లేదని ఆయన పునరుద్ఘాటించారు.

బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకుని ఖండన

లండన్, ఏప్రిల్ 19: తూర్పుపాకిస్తాన్‌లో సైనికార్య, హిట్లర్ కాలం తర్వాతప్రపంచంలో అత్యంత అమానుషమైన దురాక్రమణ చర్యగా బ్రిటిష్‌లేబర్ పార్టీ నాయకుడు లార్డ్ బ్రాక్‌వే విమర్శ ఇండించారు.

ఇక్కడ భారీయ స్వాతంత్ర్య, ఎలక్ట్రత్వ వివాదపూర్వకం వార్షిక సమావేశంతో అధికం ప్రసంగిస్తూ ఎక్కడా జరగని రీతిలో పెద్దఎత్తున హత్యాకాండ జరుగు తున్నదని, ఒకటిన్నర నియల్నెంలో సంఘటనలో పౌరులకూడా ఇవి అంతకంటే భయంకర మైన సంఘటనలుగా పేరొంద వచ్చునని ఆయన అన్నారు.

పాకిస్తాన్ చర్యను ఇండిస్తూ, ఈ సంక్షోభం నివారణకు తోడ్పడవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ లార్డ్ బ్రాక్‌వే ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

యుద్ధ విరమణ జరిపి పాకిస్తాన్‌దళాలు ఉపసంహరించుకొనాలి, పశ్చిమ పాకిస్తాన్‌కు ఆయుధాల విక్రయంపై నిషేధం విధించాలి. పశ్చిమ పాకిస్తాన్‌కు ఆయుధాలు, సేనలను తీసుకువెళ్లే విమానాలకు పొరుగు దేశాలలో ఇంధనం నింపుటకు సౌకర్యాలు కల్పించకుండా నిషేధించాలి, షేక్‌ముజిబుర్ రెహమాన్, ఇతర రాజకీయ ఖైదీలను విడుదలచేసి, స్వతంత్రబంగ్లాదేశ్‌గా తమను తాము పరిపాలించుకునే తూర్పుబెంగాలీల హక్కును గుర్తించాలిఅని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

వివాహం

మద్రాసు, ఏప్రిల్ 19: ప్రఖ్యాత తెలుగు చలనచిత్రనటుడు శ్రీ ఎన్. టి. రామారావు కుమారుడు చిరంజీవి జయకృష్ణకు, కారంచేడు వాస్తవ్యులు శ్రీ దగ్గుబాటు చెంచురామయ్య చౌదరి కుమార్తె చి. సౌ. పద్మజాదేవికి ఏప్రిల్ 12 వ తేదీ ఉదయం గం. 8—36 ని. లకు మద్రాసులోని ఎడ్యర్డు ఎలియట్స్‌రోడ్డులో వున్న రాజేశ్వరి కల్యాణమంటపంలో వైభవంగా వివాహం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మంత్రి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, వారి సతీమణి శ్రీమతి రాఘవమ్మ, చిన్నపిటిపారుదల శాఖ మంత్రి శ్రీ నారపరెడ్డి, శ్రీమతి నారపరెడ్డి, సమాచార శాఖామంత్రి శ్రీ వానుదేవరావు ప్రభృతులు, ఆంధ్రప్రదేశ్, మద్రాసు సినిమా పరిశ్రమప్రముఖులు,తదితరప్రముఖులు,బంధుమిత్రులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

సాయంకాలం మవుంట్‌రోడ్డులోని ఆబట్స్ బరీలో విందు, నాటక, బుర్రకథ, నృత్య ప్రదర్శనలు జరిగాయి.



ట్రయోన్సు ట్రయోఫేన్
భద్రతకు, బహుమానమునకు
ఉత్తమమైనది

ట్రయోన్సు ట్రయోఫేన్ వస్త్ర, దుస్తుల, పురుగు పుట్ర, నూనె, గ్యాసునుంచి రక్షించును. గుడ్డలు, గాజుసామానులు, మందులు, పిగరెట్లు, చాక్లెట్లు మొదలగునవి శయారుచేయు మిల్లు యజమానులు బంగీలు కట్టుటకు ట్రయోన్సు ట్రయోఫేన్ ఉపయోగించుటవి గట్టిగా చెప్పడములో ఆశ్చర్యంలేదు.

తిరువాన్కూరు రాయోన్సు మీకు మీ వస్తువులకొరకు అసలైన ట్రయోన్సు ట్రయోఫేన్ ఇయ్యగలదు.

రయోన్ ట్రేడర్సు ప్రయివేట్ లిమిటెడ్
పోస్టుబాక్సు నం. 1736 61, సెంబుదాసు వీధి, మద్రాసు 1.
టెలిగ్రాం : CELYARN ఫోను : 20117 మరియు 20118
బ్రాంచీలు : పోస్టు బాక్సు 253 పేలం. బ్రాంచీలు : పోస్టు బాక్సు 154 మదురై
బ్రాంచీలు : పోస్టు బాక్సు 1372 కోయంబత్తూరు NAS 200 TG

గవాస్కర్ బ్యాటింగ్ ప్రతిభ: భారత్‌కు 4 కి 324 పరుగులు

చివరి క్రికెట్ పోటీ డ్రా కాగల అవకాశం

పోర్ట్‌ఆఫ్‌స్పెయిన్, ఏప్రిల్ 19: ఇక్కడ భారత్, వెస్ట్‌ఇండీస్ జట్ల మధ్య జరుగుతున్న చివరిక్రికెట్ పోటీలో నిన్న అయిదవ రోజు ఆట ముగిసే వేళకు భారత్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 324 పరుగులు చేసింది. గవాస్కర్ 180 పరుగులుచేసి ఇంకా బ్యాట్స్ చేస్తున్నాడు.

సునీల్‌గవాస్కర్ నిన్నటి ఆటలో చపిన ప్రావీణ్యంలో ఒక టెస్ట్ క్రికెట్ పోటీలో రెండు సెంచరీలు చేసిన ప్రముఖ బ్యాట్స్‌మన్‌ల కోవలో చేరాడు. అతడు మొదటి ఇన్నింగ్స్‌లో 124 పరుగులు చేశాడు.

వెస్టిండీస్ పై ఇంతవరకు జరిగిన టెస్ట్ పోటీలలో రెండు ఇన్నింగ్స్‌లలోను కూడా సెంచరీలు సాధించిన వారిలో ఇతడు రెండవ వాడు. 1968—69లో ఆస్ట్రేలియాలో వెస్ట్‌ఇండీస్ పర్యటన సందర్భంలో ఆస్ట్రేలియాకు చెందిన కాగ్‌వాల్టర్‌సిడ్నీ టెస్టు పోటీలో మొదటి ఇన్నింగ్స్‌లో 242, రెండవ ఇన్నింగ్స్‌లో 103 పరుగులుచేశాడు.

నిన్న ఉదయం సునీల్ గవాస్కర్, అజిత్ వాడేకర్‌లు భారత రెండవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ మళ్ళీ ప్రారంభించారు. వాడేకర్ 54 పరుగులుచేసి నోరిగా బవుండింగ్‌లో అవుటయ్యాడు. తర్వాత సర్దేశాయ్ గవాస్కర్‌ల పార్టనర్‌షిప్ ప్రారంభమయింది. 215 నిముషాలలో గవాస్కర్ స్కోరు సెంచరీ చేరింది. వాటిలో 12 బవుండరీలు. గవాస్కర్ స్కోరు సెంచరీ సమీపిస్తుండగా సోబర్సు "ఫీల్డింగ్" కట్టుదిట్టం చేశాడు కాని దీనివల్ల ప్రయోజనం లేకపోయింది. లంచ్ విరామ సమయానికి భారత స్కోరు 2 వికెట్ల నష్టానికి 193. గవాస్కర్ 106, సర్దేశాయ్ 20 పరుగులతో ఆడు తున్నారు. గవాస్కర్ యీ సెంచరీతో టెస్ట్‌పోటీలలో వాలుగు సెంచరీలు సాధించాడు. మొత్తం పర్యటనలో అయిదవ సెంచరీ ఇది. ఒక టెస్ట్ పోటీలో రెండు ఇన్నింగ్స్‌లలోను సెంచరీలు సాధించిన కొద్దిమంది ప్రముఖ బ్యాట్స్‌మన్‌లలో ఒకడయ్యాడు. వెస్ట్‌ఇండీస్‌లో పర్యటనలో ఒక టెస్టు పోటీలో వరుసగా రెండు ఇన్నింగ్స్‌లలోనుకూడా సెంచరీలు కొట్టిన వారిలో గవాస్కర్ ప్రథముడు. అతను మూడు టెస్టు పోటీలలోను మొత్తం 700 పరుగులు, అన్ని వన్డేక్లాసు పోటీలలోను కలిపి 1056 పరుగులు సాధించాడు. సర్దేశాయ్ మొత్తం స్కోరు 642 పరుగుల రికార్డును గవాస్కర్ అధిగమించాడు.

నిన్నసర్దేశాయ్ మూడు పోర్లతో సహా 21 పరుగులుచేసి నోరిగా చేతిలో అవుటయిన అనంతరం విశ్వనాథ్ బ్యాటింగ్ ప్రారంభించాడు. 302 నిముషాలలో స్కోరు 250 కి పెరిగింది. అప్పటికి గవాస్కర్ 142, విశ్వనాథ్ 20 పరుగులతో బ్యాట్ చేస్తున్నారు. విశ్వనాథ్ 38 పరుగులుచేసి ఉన్నాడు. తర్వాత జైసింహా వచ్చాడు. ఆట ముగిసే వేళకు జైసింహా 12 పరుగులతోను గవాస్కర్ 180 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

నిన్నటిరోజు ఆటలో వెస్టిండీస్ బవుండింగ్ ధాటిని తట్టుకుని భారత్‌కు మంచి స్కోరు సంపాదించిన ఘనత గవాస్కర్‌తోబాటు వాడేకర్, విశ్వనాథ్, సర్దేశాయ్, జైసింహాలకు కూడా చెందుతుంది. గవాస్కర్ వికెట్ పడగొట్టడానికి సోబర్స్ తన 8 మంది బవులర్స్ ద్వారా కూడా ప్రయత్నంచేశాడు. కాని అన్నిరకాల బవులింగ్‌నుకూడా గవాస్కర్ ప్రతిఘటించాడు. అతడు తన ఏడున్నర గంటల కాలంలో చేసిన 180 పరుగుల స్కోరు (నాటవుట్)లో 20 బవుండరీలు కొట్టాడు.

అయితే భారత్ యీ పోటీని డ్రా చేయగలగాలంటే కనీసం నేటి మధ్యాహ్నం లంచ్ వరకు అయినా ఆడగలగాలి.

స్కోరు వివరాలు : భారత మొదటి ఇన్నింగ్స్ 360,, వెస్ట్‌ఇండీస్ మొదటి ఇన్నింగ్స్ 526.

భారత రెండవ ఇన్నింగ్స్ : అబిద్ అలీ 3, గవాస్కర్ (నాటవుట్). 180, వాడేకర్ 54, సర్దేశాయ్: 21, విశ్వనాథ్ 38, జైసింహా (నాటవుట్) 12, అదనపు పరుగులు 10, మొత్తం 4 వికెట్లు నష్టానికి 324 పరుగులు.

వికెట్ల పతనం 1—11, 2—159, 3—194: 4—293.

బవులింగ్ వివరాలు: సోబర్స్ 29—8—63—2., డోన్ 16—2—46—0., సెపర్డ్ 17—6—34—0.,నోరిగా 32—4—83—1., హోల్‌ఫర్డ్ 21—3—45—0., కరూ 7—2—15—0., పోస్టర్ 11—3—10—1., డబిన్ 10—2—12—0.

వెస్ట్‌ఇండీస్ పర్యటనలో గవాస్కర్ రికార్డు

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ఏప్రిల్ 19: వెస్ట్ ఇండీస్—భారత మధ్య చివరి క్రికెట్ పోటీలో మొదటి ఇన్నింగ్స్‌లో 124, రెండవ ఇన్నింగ్స్—180 (నాటవుట్) స్కోరు చేసిన భారత బ్యాట్స్‌మన్ సునీల్ గవాస్కర్ టెస్ట్ పోటీలో రెండు ఇన్నింగ్స్‌ల లోను సెంచరీలు చేసిన ప్రపంచ ప్రముఖ క్రీడాకారులలో 18 వవాడు. భారత క్రికెట్ క్రీడాకారులలో ద్వితీయుడు.

నిన్న 146 పరుగులు చేసినపుడే ఈ టెస్ట్ పోటీలో అతని మొత్తం స్కోరు 700 కు మించినది. ఇతర దేశాలతో పోటీలో ఇంత పెద్ద స్కోరు సాధించినవారిలో ఇతడు ప్రథముడు. అతడు మొత్తం వెస్ట్ ఇండీస్ పర్యటనలో సాధించిన మొత్తం పరుగుల స్కోరు కూడా భారత్‌కు కొత్త రికార్డు. వెస్ట్ ఇండీసులో గాని, మరొక దేశంలో కాని పర్యటన సందర్భములో మొత్తం పరుగులు మించి స్కోరు చేసిన ప్రముఖులలో ఇతడు నాల్గవవాడు. లోగడ హాండ్రెడ్, వాల్కాట్, సోబర్స్‌లు ఈ స్కోరు సాధించారు.

వెస్ట్ ఇండీసులో భారతజట్టు పర్యటన మూడు వారాలు జరిగేవరకు కూడా గవాస్కర్ ఆడకుండా, తరువాత ఈ స్కోరు సాధించడం పంలోక రికార్డు. మొదటి రెండు న్యూట్రల్, మొదటి టెస్ట్ పోటీలోను అతడు పాల్గొనలేదు. తరువాత మిగిలిన పోటీలకు అతడు నాయకత్వం వహించాడు. అతడు మొత్తం నాలుగు టెస్ట్ పోటీలు, నాలుగు ఫ్రాంచైజీ స్కూలు మ్యాచీలో 16 ఇన్నింగ్స్‌లలో ఆడాడు.

కన్నిసోట్కరు బర్డ్‌నాన్ వృద్ధనాయరు నిష్క్రమణ

కలకత్తా, ఏప్రిల్ 19 ప్రముఖ న్యాయవాది శ్రీ భవదీరామన్ పేరు బర్డ్‌నాన్‌లో పుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు గాయపరచారు. ఆయన వయస్సు 65 ఉదయం 10.30 గం.లకు సైకిల్ రిక్షాలో కోర్టుకు వెడుతూవుండగా ఈ సంఘటన జరిగింది. ఆయనను ఆసుపత్రిలో చేర్చిన కొద్ది సేపటికి మరణించారు. ఈ సందర్భంలో ఇంతవరకు ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

వైద్యనిపుణుల రాక

చర్మ వ్యాధులు, ఆస్తమా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు, Dr. R. V. రాజన్ R.M.P (Ind) S.M.P క్రింది కేంద్రాలకు ప్రతి నెల వస్తున్నారు. తామర, తొలి, తెల్లమచ్చ,తేమచుచ్చలు,సవాయిమాం, ఆస్తమా, దగ్గు, లొమ్ము కావం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

కార్యక్రమ వివరములు

ప్రతి నెల	నివాస స్థలం
19	హైదరాబాద్ — తాజ్ మహల్ హోటల్, కింగ్ కోటి రోడ్
20	కాకినాడ—ఉడిసిలాడ్జి తిలక్‌వీధి
21	రాజమండ్రి — శాంతి నివాస్ హోటల్, మెయిన్ రోడ్
22	కొడవల్లి గూడెం — శాంతి నివాస్,[రైల్వే స్టేషన్ ఎదురుగా]
23	విజయవాడ—మాడరన్ కేఫ్, సామారంగం బ్రాక్
24	గుంటూరు — ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్.
25	వీరాల— జీవన్ లాడ్జి
26	ఒంగోలు— హోటల్ అబిలాష్ మెయిన్‌రోడ్.
27	నెల్లూరు—శ్రీకోమలాడ్జి, జే.జి.వీధి
28	తిరుపతి - హోటల్ భీమాస్, [రైల్వే స్టేషన్ దగ్గర]
29	చిత్తూరు—ఎం.ఎస్.ఆర్. లాడ్జి, మెయిన్ రోడ్.

Karthikeya Vaidya salai,
PALNI P. O. (Tamil Nadu)





తిరిగ్యని ఆట

గుడు గుడు గుంచం గుండే రాగం
పాముల పట్టం పడగా రాగం
న్యూట్రిన్ టాఫీ నీకై తెస్తా
న్యూట్రిన్ కేండీ నేను తినేస్తా
కేండీ, టాఫీ, క్రంచ్, క్యూబులు
గలవు న్యూట్రిన్‌లో చాలా రకాలు
గుడు గుడు గుంచం గుండే రాగం
న్యూట్రిన్ మిఠాయి పిల్లల భోగం.



nutrine
న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు (ఆం.ప్ర)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226